# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




సంక్షేమం... అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

లోపలి పేజీలో


అనంతపురము | సంపుటి:02 | సంచిక:221 | శనివారం | ఏప్రిల్ 26, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana






2

# బియ్యం మాఫీయా గాళ్లకు కళ్లెం వేయలేరా...!?

(రామ మోహన్ రెడ్డి,సంపాదకులు)

-మాఫీయా గుట్టువిప్పితే దాడులు చేసినా పట్టించుకోరా..?
-డాన్,డాన్ సైన్యమంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తుంటే..
-తిరువూరులో దాడి చేసినా దండన లేక పోయే...
-పేదవాడి బియ్యం పట్టుబడిన చర్యలు సూన్యమే...
-లారీలకు లారీలు పట్టుబడు తున్నా ఉలుకు పలుకు లేకపోతుంటే..
-రేషన్ మాఫీయా అన్నది ఉన్మాదం లా ఉంటుంటే...
-పేదవాడి పేరు చెప్పి పంది కొక్కుల పాలు చేస్తుంటే...
-నిఘా వ్యవస్థ లు చేష్టలుడిగి ఉన్నాయా...
-ప్రభుత్వ జీతాలు ఇచ్చేది దేనికోసం...
-పేదవాడి పొట్ట కొట్టడానికా ఈ పెద్ద పెద్ద అధికార యంత్రాంగం ఉండేది..
సమాచారం ఇస్తేనే పట్టుకుంటారా...
-లేదంటే సంచులు నింపుకునే పనిలో ఉంటారా...?
-షిప్ ను సీజ్ చేస్తే సరుకు ఆగిపోతుందా...
-మాఫీయా గాళ్ల మామూళ్ల మత్తు అంత బాగుందా...
-45 రూపాయలు పెట్టి ఉచితం ఇస్తే...
-ఎనిమిది రూపాయలకు అమ్ముకుంటున్నా రంటే...
-లోపం ఎక్కడుంది...ఆచరణలో నా..అమలు లోనా..
-సైకిల్ దొంగకు ఉన్న శిక్ష బియ్యం దొంగకు లేకపోయేనే..
-కడుపు కోసం కన్నం వేస్తే కట కటాల పాలు అవుతుంటే ..
-కోట్ల కోసం కోటా బియ్యం కొల్లగొడు తుంటే కనిపించదా...
-సొంత డబ్బా కోసం మీడియా కావాలి...
-అదే మీడియాలో కథనాలు రాస్తే కళ్ళకు గంతలు కట్టుకుంటారా...
-గన్నీ బ్యాగులతో దొరుకుతుంటే అడ్డుకట్ట వేయలేక పోతుంటే...
-ఈ అధికార వ్యవస్థ గాడి తప్పలేదం టారా...
-గూండాలకు గులాం గిరి చేసే గవర్నమెంట్ అధికారులు అవసరమా...
-గరీబోడికి గుప్పెడు మెతుకులు కూడా ఇవ్వలేరా..
-ఇదేమి ప్రభుత్వం...ఇంకెందుకు ఈ అలసత్వం...






# ఉగ్రవాదంపై పోరులో కేంద్రానికి అండగా ఉంటాం

-ఏ నిర్ణయం తీసుకున్నా ఏపీ ప్రభుత్వం, ప్రజలు మీ వెంటే..
-ప్రధాని నరేంద్రమోదీని కలిసి సంఘీభావం తెలిపిన సీఎం చంద్రబాబు
-రాజధాని నిర్మాణం పనుల పున:ప్రారంభానికి ప్రధానికి ఆహ్వానం



ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వం అండగా నిలుస్తారని, ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోదీతో అన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని చెప్పారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈమేరకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, హింసను ఖండి స్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. పహల్గామ్ బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలిపారు. భారతదేశ భద్రతను కాపాడే విషయంలో మోదీ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.

మిగతా 2లో

## పాకిస్థాన్‌తో 1960 నాటి సింధూ జలాల ఒప్పంద రద్దు



న్యూఢిల్లీ:పాకిస్థాన్‌తో 1960 నాటి సింధూ జలాల ఒప్పంద రద్దు సంబంధిత అమలు ప్రకట నను భారత ప్రభుత్వం శుక్రవారం వెలువరించింది. దీని తో ఇక ఒప్పందం రద్దు అధికారికం అయింది. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారతదేశం పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయి చర్యలకు దిగుతోంది. అప్పటి ఒడంబడికను తక్షణ రీతిలో నిలిపివేయడం జరుగుతోంది.ఈ విషయంలో సంబంధిత అధికారులు, యంత్రాంగం తగు విధంగా చర్యలు చేపడుతుందని ప్రకటనలో తెలిపారు.

మిగతా 2లో

## గడువు తరువాత ఏ పాకిస్తానీని దేశంలో ఉండనివ్వకండి

సిఎంలు అందరికీ ఫోన్‌లో అమిత్ షా పిలుపు



న్యూఢిల్లీ : కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి, దేశం వీడేందుకు నిర్దేశించిన గడువు తరువాత ఏ పాకిస్తానీనీ భారత్‌లో ఉండనివ్వరాదని ఆదేశించినట్లు అభిజ్ఞ వర్గాలు వెల్లడించాయి. పాకిస్తానీలకు జారీ చేసిన అన్ని వీసాలను ఈ నెల 27 నుంచి రద్దు చేస్తున్నట్లు భారత్ గురువారం ప్రకటించింది. మంగళవారం పహల్‌గామ్‌లో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులను బలిగొన్న ఉగ్ర దాడిపై రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తిరిగి రావలసిందిగా పాకిస్తాన్‌లో నివసిస్తున్న భారత జాతీయులకు కేంద్రం సలహా ఇచ్చింది. హోమ్ శాఖ మంత్రి స్వయంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రు లకు ఫోన్ చేసి గడువు తరువాత భారత్‌లో ఏ పాకిస్తానీ బస చేయకుండా చూడాలని వారిని కోరినట్లు ఆ వర్గాలు తెలియజేశాయి.

మిగతా 2లో

## ఉగ్రవాదంపై భారత్ సమైక్య పోరు సాగించాలి

2



శ్రీనగర్‌లో రాహుల్ గాంధీ

ఉగ్రదాడిలో గాయపడ్డ వారిని పరామర్శించిన రాహుల్





# కరుణ చూపని ఓ ఖాఖీ..

## ఖాఖీ కోసం కరుణ చూపిన ఓ కుక్క





హింసకు హింసే సమాధానమా..?
-గృహ హింస నేరమే...అందుకు పోలీస్ హింస లేదు గా...
-స్త్రీని హింసించడం తప్పే....
-నాలుగో సింహం న్యాయం తప్పద్దు గా...
-పరివర్తన ఎవరి లో రావాలి..
-హింసకు అహింసాయు తంగా అణచి వేయలేరా..
-న్యాయస్థానం ఉన్నది ఇంకెందుకు...
-శునకానికి ఉన్న విశ్వాసం మనిషికి లేకపోయేనే...
-అన్నము పెట్టినందుకు ఆ శునకం అతిప్రేమ చూపిస్తే..
-అండగా ఉండాల్సిన పోలీస్ అతి కిరాతకంగా ప్రవర్తిస్తే...
-రాజశేఖరా ఏమిటీ రాక్షసతత్వం...
-ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఇదేనా...
-కొత్త పేట పోలీస్ స్టేషన్లో కుక్క లు కూడా శిక్షిస్తాయా...
-ఖాకీ..కుక్క దెబ్బకు కండరాలు కమిలిన వైనం...
-ఖాఖీ కి కరుణలేకపోయే..కుక్క కరవకుండా ఉండకపోయే...
-ఏమిటా ఖాకీ...కుక్క కథ...

(రామమోహన్ రెడ్డి)

"నిగ్గ దీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్నిఅగ్గి తోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్నిమా రదు లోకం మారదు కాలందేవుడు దిగి రాని యెవ్వరు యేమై పోనిమారదు లోకం మారదు కాలం"అని సిరివెన్నెల సీతారామ శాస్త్రి గాయం సినిమా ద్వారా ఈ సమాజ పోకడలపై చక్కటి గేయాన్ని రచించి.వినిపిం చారు. ఆనాడు ఆలా ఎందుకు అలా అన్నారో ఈనాటి పరిస్థితి చూస్తూంటే ఆహా అది నిజమే కాబోలు అనిపిస్తుంది. ఖాకీ అంటే పోలీసు ...పోలీసులు అంటే రక్షక భటులు. వారి ప్రథమ కర్తవ్యం ప్రజా రక్షణ.

మిగతా 2లో

## కిడ్నీ ఆసుపత్రిలో మొరాయించిన డయాలసిస్ మిషన్లు

ప్రజాభూమి పలాస:

పలాస కిడ్నీ రీసెర్చ్ ఆసుపత్రిలో రీసెర్చ్ ఆసుపత్రిలో ప్రతిరోజు సుమారు 60 మంది వరకు కిడ్నీ రోగులు డయాలసిస్ వైద్యాన్ని పొందుతున్నారు శుక్రవారం మధ్యాహ్నం ఒకసారి గా ఈ విషయంలో టెక్నికల్ సమస్యతో మొరాయించాయి ఇవి ఒక్కసారిగా ఆగిపోవడంతో రోగులుతీవ్ర ఇబ్బంది పడ్డారు స్పందించిన ఆసుపత్రి సిబ్బంది



హుటాహుటిన ఇంజినీర్ లను పిలిపించి మరమ్మత్తులు చేపట్టారు దీంతో రోగులు ఊపిరి పీల్చు కున్నారు.

# ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ

మొదటిపేజీ తరువాయి

రాజధాని అభివృద్ధి పనులు వివరించిన సీఎం :మే 2న చేపట్టే రాజధాని పనుల పున:ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని, రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని..., ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పనులు పున:ప్రారంభించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధానమంత్రి అంగీకారం తెలిపారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని, ఆర్ఐఎన్ఎల్ గురించి ప్రధానికి సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీపీసి, ఆర్సెలర్ మిటల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు మద్దతు, అలాగే బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు విషయంలోనూ ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. ఆరామ్‌కో భాగస్వామ్యాన్ని ఖరారు చేయడంతో అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలం కూడా సందర్శించాలని నరేంద్రమోదీని చంద్రబాబు కోరారు.

మోదీ రాక... భారీ ఏర్పాట్లకు ప్రణాళికలు

అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని వెలగపూడిలోని సచివాలయం వెనుక భాగంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ బహిరంగ సభకు సుమారు 5 లక్షల మంది ప్రజలు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. అదే రోజున దాదాపు 30 వేల మందితో ఒక రోడ్‌షో నిర్వహించాలని కూడా యోచిస్తున్నారు. ఇందులో మోదీ, చంద్రబాబు పాల్గొంటారని తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రారంభమయ్యే లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు సూచికగా ప్రధాని మోదీ ఒక పైలాన్‌ను కూడా ఆవిష్కరించనున్నారు.

## పాకిస్థాన్‌తో 1960 నాటి సింధూ జలాల ఒప్పంద రద్దు

మొదటిపేజీ తరువాయి

ఇరు దేశాల మధ్య పలు దఫాల చర్చల తరువాత అత్యంత కీలకమైన జల పంపిణి సంబంధిత సింధూ ఒప్పందం 1960లో కుదిరింది. అయితే ఉగ్రయుద్ధానికి పాల్పడుతున్న పొరుగుదేశంతో ఇటువంటి ప్రయోజనకర ఒప్పందాల కొనసాగింపు అర్థరహితం అవుతుంది, బలహీనతగా చిత్రీకరిస్తారని, అందుకే ఈ రద్దు చర్య చేపట్టినట్లు, క్షేత్రస్థాయిలో కార్యరూపంలోకి తీసుకువస్తున్నట్లు అదికారిక ప్రకటనలో తెలిపారు.

## గడువు తరువాత ఏ పాకిస్తానీని దేశంలో ఉండనివ్వకండి

మొదటిపేజీ తరువాయి

తమ తమ ప్రాంతాల్లో ఉంటున్న పాకిస్తానీ జాతీయులను గుర్తించి, వారిని తిప్పిపంపేలా చూడాలని కూడ ముఖ్యమంత్రులను కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. వీసాల రద్దు ఆదేశం హిందు పాకిస్తానీ జాతీయులకు ఇదివరకే జారీ చేసిన దీర్ఘ కాలిక వీసాలకు వర్తించదు. అవి 'చెల్లుబాటులో ఉంటాయి.' పహల్‌గామ్ దాడికి సీమాంతర సంబంధాలు ఉండడంపై పాకిస్తానీ జాతీయులకు వీసా సర్వీసులను వెంటనే నిలుపుదల చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. 26/11 ముంబయి ఉగ్ర దాడి దరిమిలా దేశంలో పౌరులను లక్షంగా చేసుకు న్న హీనమైన ఉగ్ర దాడి అది. అదనంగా సార్క్ వీసా పొడిగింపు పథకం (ఎస్‌విఇఎస్) కింద భారత్‌కు ప్రయాణించేందుకు పాకిస్తానీ జాతీయులను అనుమతించబోమని, ఎస్‌విఇఎస్ వీసా కింద ప్రస్తుతం భారత్‌లో ఉన్న పాకిస్తానీ జాతీయుడు ఎవరైనా 48 గంటల్లోగా దేశం వదలి వెళ్లాలని కూడా ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఆ గడువు శుక్రవారంతో ముగిసింది. పహల్‌గామ్ మారణకాండలో పాత్ర ఉన్న ప్రతి ఉగ్రవాదిని, వారి 'మద్దతుదారులను' భారత్ 'గుర్తించి, ఆచూకీ తీసి, శిక్షిస్తుంది' అని, హంతకులను 'భూమి చివరి వరకు ' వెంటా డుతుందని ప్రధాని నరేంద్ర మోడీ గురువారం విస్పష్టంగా ప్రకటించారు. మరొక వై పు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా దౌత్యపరంగా దాడిని భారత్ ముమ్మరం చేసింది. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో పార్టీలతో సంబంధం లేకుండా నాయకులు అంద రూ ఉగ్రవాదంపైన, ఉగ్ర శిబిరాలపైన కఠిన చర్య తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు హామీ ఇచ్చారు. భారత్ అదే సమ యంలో 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని వెంటనే నిలిపివేస్తున్నట్లు కూడా పాకి స్తాన్‌కు తెలియజేసింది. ఒప్పందం షరతులను పాక్ ఉల్లంఘించిందని భారత్ ఆరోపించింది.

## తెలంగాణకు వచ్చిన పాక్ పౌరులు.. వాఘా సరిహద్దు దాటాలి:డిజిపి

### ఈ నెల 30 లోపు వాఘా సరిహద్దు దాటాలి:డిజిపి జితేందర్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలతో డీజీపీ జితేందర్ అప్రమత్తం అయ్యారు. తెలంగాణకు వచ్చిన పాకిస్థానీయులకు డిజిపి కీలక ఆదేశాలు జారీ చేశారు. పాకిస్థానీయులకు వీసాలను కేంద్రం నిలిపివేసిందని, ఇప్పటికే వీసాలు పొందిన వారికి ఈ నెల 27 వరకు గడువు ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో దాదాపు 200 పైచిలుకు పాకిస్తానీలు ఉన్నారని సమాచారం అందడంతో హైఅలర్ట్ ప్రకటించారు. తక్షణమే తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే భారత్‌ను వదిలి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీ తర్వాత వీసాలు రద్దు చేస్తామని, ఆలోపే వెళ్లిపోవాలని ఆదేశించారు. మెడికల్ వీసా దారులకు ఈనెల 29వ తేదీ వరకూ అవకాశం ఇస్తామని, ఆ తర్వాత క్షణం కూడా ఇక్కడ ఉండటానికి వీల్లేదని కఠిన ఆదేశాలు జారీ చేశారు.అక్రమంగా తెలంగాణలో ఉండాలనుకుంటే ఊరుకునేది లేదని.. జల్లెడ పట్టి బయటకు తీసుకొస్తామని హెచ్చరించారు. న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈనెల 30 వరకు అటారి వాఘ బార్డర్ ఓపెన్ ఉంటుంది. హైదరాబాద్‌లో 208 మంది పాకిస్తానీయులు ఉన్నారు. హైదరాబాద్‌లో ఉన్న పాకిస్తానీయులపై నిఘా పెట్టామని తెలిపారు. అంతకుముందు.. పాకిస్తానీయులు 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారు.ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాకిస్తానీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలు కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

వీసా రద్దు విధానం

హోం మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం,అమిత్ షా ముఖ్యమంత్రులను వారి రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్తాన్ పౌరుల జాబితా తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. పాకిస్తాన్ పౌరుల ప్రస్తుత వీసాలన్నీ 2025 ఏప్రిల్ 27 నుంచి రద్దు అవుతాయి. అయితే వైద్య వీసాలు 2025 ఏప్రిల్ 29 వరకు చెల్లుబాటులో ఉంటాయి. దీనితోపాటు పాకిస్థాన్‌లో ఉన్న భారతీయ పౌరులు వీలైనంత త్వరగా పాకిస్తాన్ నుంచి తిరిగి రావాలని ప్రభుత్వం సూచించారు. అధిక ప్రాధాన్యతాక్రమంలో దీన్ని తీసుకోవాలని ఆయా రాష్ట్రాల్లో శాంతిభద్రతలను కాపాడాలని అమిత్‌షా ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. పాకిస్తాన్ పౌరులను గుర్తించి వారి వీసాలను రద్దు చేసే ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం చేయకూడదని కూడా ఆయన అన్నారు. ఈ ప్రక్రియ సజావుగా పూర్తి కావడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో కలిసి మరింత క్లోజ్‌గా పనిచేస్తోందని సమాచారం.

# బియ్యం మాఫీయా గాళ్లకు కళ్లెం వేయలేరా...!?

(రామ మోహన్ రెడ్డి,సంపాదకులు)

"లచ్చులో లచ్చన్నా...
ఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయే
ఎయ్...
అరెరరె లచ్చులో లచ్చన్నా
ఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయే
లచ్చులో లచ్చన్నాఈ లుచ్చాగాళ్ల రాజ్యంలో బిచ్చగాళ్ల బతుకులాయే
లచ్చులో లచ్చన్నా ఏయ్.."

అని ఒసేయ్ రాములమ్మ సినిమా లో వందేమాతరం శ్రీనివాస్ వినిపించిన విదంగా నేడు ఈ బియ్యం మాఫీయాగాళ్ల చేతిలో పేద ప్రజల జీవితాలు కూడా ముష్టి బ్రతుకులు గా మారుతున్నాయి.గుమస్తా నుంచి మాఫీయా గా ఒకడు మారితే ఇంకొకడు రౌడీయిజం చేస్తూ గుండా గిరి లాగా దాడులకు దిగుతూ పట్ట పగలు పెద్ద పెద్ద లారీలతో ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటే చేతకాని అధికార వ్యవస్థ లు చేస్తాలుడిగి పోతుంటే ఈ బియ్యం మాఫీయా గాళ్ళు చెలరేగి పోతు పేదవాడి పొట్టకొట్టి బ్రతుకుతూ ఉన్నారు.డాన్ లంటూ ప్రచారం, యువగలం అంటూ సోసియల్ మీడియాలో చక్కర్లు కొట్టిస్తూ చిల్లర వేషాలకు దిగుతున్న సంబందిత అధికారులు చూస్తూ మౌనంగా ఉన్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. దార్శనికుడు,ప్రతిపేద వాడు కూడా ఆర్థిక స్థిరత్వం పొంది ఆర్థిక అసమానతలు లేకుండా ఉండాలనే అకుంఠిత దీక్షతో అలుపెరగని పోరాటం చేస్తూ అన్నామో రామచంద్ర అని ఏ ఒక్కరూ కూడా అలమటించ కూడదని అనునిత్యం కష్టపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్త శుద్దిని కూడా శంకించే విదంగా ప్రభుత్వం లో ఉన్న కొంత మంది అధికారులు పేదల బియ్యం పంది కొక్కుల్లాగ పై దేశాలకు తరలిస్తుంటే పట్టుంచుకున్న పాపాన పోలేదు అన్న అపవాదును మూటగట్టుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు సైతం పిడిఎస్ రైస్ లో భాగస్వామ్యం అయ్యి తమ అనుయాయులతో వాటాలు తీసుకుంటూ తమకు అనుకూలంగా ఉన్న డీలర్ల ను కాపాడుకుంటూ డిపోలనుంచే గన్నీ బ్యాగులతో తరలిస్తున్నారనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

అక్రమ రవాణాలో పట్టుబడి రేషన్ మాఫీయా గాళ్ళు యథేచ్ఛగా బీరాలు పలుకుతూ సోసియల్ మీడియా వేదికగా డాన్, డాన్ సైన్యం అంటూ ప్రచారాలు చేసుకుంటున్న కూడా ఈ నీతి లేని అధికారులకు ,నిద్రమత్తులో ఉన్న నిఘా అధికారులకు కనిపించడం లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గత ప్రభుత్వం హయాంలో అన్ని ఘోరాలు జరిగాయని అంటున్న కూటమి నేతలకు తమ కళ్లెదుటే ఖరీదయిన వాహనాలలో కొరియర్ వ్యాన్ లాగా కవరింగ్ చేసుకుని కోటా బియ్యం కొల్లగొడుతున్న కనిపించడం లేదా అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత కొన్ని రోజుల క్రితం పట్టుబడ్డ బియ్యం స్మగ్లర్ కు చెందిన గొడౌన్ కు తాళాలు వేసిన విజిలెన్స్ సీఐ కే తెలియకుండా గొడౌన్ తాళాలు పగలగొట్టి బియ్యం తరలిస్తుంటే పట్టుబడితే తీసుకున్న చర్యలు ఏమాత్రం పాలించాయ న్నది ఆలోచన చేయాలి.నాడు తీసుకున్న చర్యలు గట్టిగా ఉంటే రెండోసారి ఇలా బియ్యం అక్రమ రవాణా చేసేవారు కాదు కదా అన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం పేద ప్రజల కోసం కిలో బియ్యం 45 రూపాయల వరకు ఖర్చుచేసి ఉచితంగా పంపిణీ చేస్తుంటే అదే బియ్యం 8 రూపాయలకు అమ్ముకునే స్థితికి దిగజారి పోతున్నారా లేక ఆ విదంగా ఈ బియ్యం కేటుగాళ్లు పేద ప్రజలను మభ్య పెడుతున్నారా అన్నది అర్థం కావడం లేదు.అలా పేదల బియ్యం అతి తక్కువ కు కొనుగోలు చేసి వాటికి పాలిష్ చేసి పరాయి దేశాలకు,పరాయి రాష్ట్రాలకు తరలించి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్న తీరు తెలిసి కూడా మొదలు వదిలి చిట్టచివరికి పోయి సీజ్ ద షిప్ అంటే ఉపయోగం ఏమాత్రం ఉందొ తెలియాల్సిన అవసరం ఎంతయినా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ఉదాసీనత అవినీతి అధికారుల అండదండలు, నిద్రమత్తులో ఉన్న నిఘా వ్యవస్థ, తమకు అన్నీ తెలిసినా మౌనంగా ఉంటున్న విజిలెన్స్ ,ఏ డీలర్,ఏ ఎండియు వాహనాలు ఏ గోడౌన్ లోని బియ్యం ఏ ప్రవేటు గొడౌన్ కు తరలిస్తున్న పూర్తిగా తెలిసిన సివిల్ సప్లై అధికారుల చేతివాటం తో చిన్న చిన్న వాహనాలతో పెద్ద పెద్ద వాహనాల వద్దకు తరలించి పేదల బియ్యం గద్దల్లా తన్నుకు పోతుంటే పేదవాడు చూస్తూ ఉండి పోతున్నాడే తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలోకి ఉండిపోతున్నాడు. తిరువూరు లో బియ్యం అక్రమ రవాణా ను అడ్డుకోబోయిన పాత్రికేయుడిపై పైశాచికంగా దాడిచేసిన ,చాట్రాయి లో గ్రామ ప్రజలే బియ్యం లారీని పట్టించిన,పటమటలో గన్నీ బ్యాగులతో పట్టుకున్న ప్రజా ప్రతినిధుల పేర్లు చెప్పి బుకాయిస్తున్నారని తెలుస్తుంటే ఇక వీరి ఆగడాలకు కళ్లెం వేసేదేవరు అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ బియ్యం మాఫీయా గాళ్ల వెనుక అరాచక శక్తులు ఉన్నాయని కథనాలు రాసిన నోట్ల కట్టలతో ప్రభుత్వ యంత్రాంగం ను కొనుగోలు చేశామని బాహాటంగా నే అంటుంటే పేదవాడు మరింత పేదవాడి లాగానే పొట్టకూటి కోసం తిప్పలు పడక తప్పదేమో అన్న మీమాంసకు పరిస్థితులు దారితీస్తున్నాయి.

ఒక సైకిల్ దొంగ,ఒక స్కూటర్ దొంగకు ఉన్న శిక్ష ప్రభుత్వ ఆశయాన్ని పేదవాడి బలహీనత ను ఆసరాగా చేసుకుని పిడిఎస్ బియ్యం ను అక్రమంగా తరలిస్తూ సమాచారం ఇస్తున్న వారిపై లేదా ఈ మాఫీయా గాళ్ల బాగోతం తెలిసిన వారిపైనే బరితెగింపుకు దిగేందుకు సిద్ధం అవుతున్నారనేది బహిరంగ సత్యం అయిన పోలీస్ పట్టించు కున్న పాపాన పోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇలంటి పరిస్థితి నుంచి పేదవాడి ఆకలిని తీర్చే వాడేవరన్నది ప్రశ్నగా మిగిలి పోతుంది.

# కరుణ చూపని ఓ ఖాఖీ...

మొదటిపేజీ తరువాయి

వారిని వెంటనే , పదిమందిలోనూ గుర్తించ డానికి ఒక యూనిఫార్మ్ అవసరం. అది మన దేశంలో ఖాకీ.అందుకే ఖాకీ లని ప్రత్యేక మర్యాద ,గౌరవం తో చూస్తాం. కానీ ఖాకీ వెనుక ఉన్న కరుణ కంటే కాఠిన్యం చాలా ప్రమాదకరమైన స్థితిలోకి నెట్టబడుతోంది. తప్పు చేస్తే శిక్ష వేయాల్సిందే కానీ చేసిన తప్పు ఏమిటీ ఎలాంటిదన్న కోణం కూడా ఒకటి ఉంటుంది. కానీ విజయవాడ కొత్తపేట పోలీస్ స్టేషన్లో ఖాకీ ఓ కుక్క కథ వింటే కడుపు టారుక్కుపోవడమే కాకుండా ఖాకీల కాఠిన్యం ఇంత భయానకంగా ఉంటుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే ...విజయవాడ కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధి కుమ్మరివీధిలో నివాసం ఉంటున్న నాగరాజు అనే కుటుంబం లో భార్య భర్తలకు వివాదం తలెత్తడం తో నాగరాజు భార్య సంబంధిత పోలీసు అధికారులను ఆశ్రయిస్తే వారు 498A గృహహింస కింద కేసు నమోదు చేసినట్లు బాధితుడు నాగరాజు తెలిపారు. ఈకేసు నిమిత్తం నాగరాజును స్టేషన్ కి పిలిపించి మందలించిన సదరు ఎస్ ఐ రాజా నరేంద్ర నాగరాజును ఓ మూలన కూర్చోబెట్టగా కొంత సమయానికి సాధారణంగా రాత్రి పూట గస్తీ కోసం తిరిగే ఒక సీఐ ఆ స్టేషన్ కు రావడం జరిగింది. స్టేషన్ కు వచ్చిన సీఐ అక్కడ ఉన్న నాగరాజును చూడగానే ఏమి కోపం ఎందుకు వచ్చిందో తెలియదు నాగరాజును తీవ్రంగా కొట్టడం జరిగిందని బాధితుడు తెలిపాడు. అయితే పోలీసు స్టేషన్ ఆవరణలో చాలా కాలంగా ఒక కుక్క అక్కడే ఉంటుంది.

సాధారణంగా సిబ్బంది కొంత ఆహారం ఇస్తూ ఉండటం తో ఆ కుక్క అక్కడే ఉంటుందనేది జగమెరిగిన సత్యం అది పోలీస్ జాగీలము కాదు. ఈ కుక్క కు ఉన్న విశ్వాసం ఎలాంటిది అంటే పోలీసులు ఎవరికయిన కొంత దేహశుద్ధి చేస్తుంటే అక్కడ పోలీసు వారిని ఎవరయిన ఏదయినా చేస్తున్నారని దాడి చేయడం ఆలవాటు ఉన్నట్టు సమాచారం.అది యజ మాని మీద ఉన్న ఆ కుక్క భక్తి .అయితే ఇక్కడ ప్రధాన సమస్య ఏమిటంటే గృహ హింస కేసులో స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపాలి. భార్య భర్తల మధ్య వివాదం తలెత్తిన ప్పుడు సాధారణంగా మా మండలింపు లో భాగంగా పోలీసు వారు కొంత కటువుగా మాట్లాడుతూ ఉంటారు అది సహజం. ఎందుకంటే సమాజ తీరును బట్టి వారి వారి స్థితిని బట్టి మందలింపు అనేది కొంత గట్టిగానే ఉంటుంది పరుష పదజాలం వస్తుంది కూడా. అలా లేకపోతే కొన్ని సార్లు నియంత్రణ కష్టమవుతుంది. కానీ ఇక్కడ విషయం ఏమిటంటే కేసు కట్టిన ఎస్ ఐ ,ఆ స్టేషన్ సీఐ కి లేని కోపం ఆవేశం రాత్రి పూట గస్తీలో భాగంగా అటువైపు వచ్చిన ఓ సీఐ కి ఎందుకు కోపం వచ్చిందో తెలియడం లేదు.కోపం వస్తే మండలించవచ్చు ఇలా ఒంటిమీద గాయాలు అయ్యేలా పైగా అక్కడ ఉన్న కుక్క కూడా మీద పడి కాటువేస్తుంటే చూసి కూడా మౌనంగా ఉండటమే పెద్ద హింస గా భావించాల్సి వస్తొంది.

గృహ హింస అన్నది తప్పే అందుకు న్యాయస్థానం ఏ తీర్పు ఇస్తే ఆ తీర్పు శిరాసవహించాల్సి వస్తుంది. పోలీసు అధికారులు కూడా మందలింపు లో భాగంగా ఓ దెబ్బ కొట్టొచ్చు ..దెబ్బ అనేది నేరం అయిన ఆ మాత్రం మందలింపు లేకుంటే మానవ సమాజం దారికి రాదు. అయితే అతి కిరాతకంగా గృహహింస కు ఇలా హింసించడం అనేది సమాజ హితం కాద న్నది మెజార్టీ ప్రజల అభిప్రాయం. ఒక స్త్రీ ని ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ హింసించడం నేరమే అయితే ఇక్కడ గృహ హింస అన్నది కూడా చట్టం దృష్టిలో నేరం అయిన తప్పు చేసిన వారికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి కానీ చట్టాన్ని దుర్వినియోగం చేయడమే సరైనది కాదని నాలుగు సింహం కు తెలిసిన ఇలా గ్రామ సింహం తో కాటు వేసేలా చేయ దమన్నది సరైన పద్ధతి కాదనే అభిప్రాయం వ్యక్తమ వు తోంది. ఇలాంటి కొంత మంది పోలీసు అధికారుల తీరుతోనే ప్రభుత్వాలు కూడా ఫ్రెండ్లీ పోలీస్ అని అంటున్నా ఇలా ఒళ్ళు పగలగొట్టే పోలీసు ను చూస్తుంటే పోలీస్ కే పోయేల ఉందని విమర్శలు వచ్చిపడుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి భవిష్యత్ లో ఇలాంటివి జరగకుండా చూడాలని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

## ఉగ్రవాదంపై భారత్ సమైక్య పోరు సాగించాలి

### శ్రీనగర్‌లో రాహుల్ గాంధీ

శ్రీనగర్: పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటున్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

### ఉగ్రదాడిలో గాయపడ్డ వారిని పరామర్శించిన రాహుల్

ఉగ్రదాడిలో గాయపడ్డ వారిని రాహుల్ పరామర్శించనున్నారు. జమ్ముకశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లాతో రాహుల్ భేటీ కానున్నారు. కశ్మీర్‌లో పరిస్థితులు, ప్రభుత్వ చర్యలపై చర్చించనున్నారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా దేశమంతా ఏకం కావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటిస్తున్నారు. కశ్మీర్ ప్రజలను టార్గెట్ చేయడం మంచిది కాదని హితువు పలికారు. దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకే ఈ దాడి అని అభివర్ణించారు.

## ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత



బెంగళూరు: ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు.1990 నుంచి 1994 వరుకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు.ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం.ప్రత్యేకించి ఆక్సోజెనిక్ సాంకేతిక పరిజ్ఞాన వినిమయం విషయంలో పలు దేశాల నుంచి సహాయ నిరాకరణ ఎదురైంది. సవాళ్లను అధిగమిస్తూ ఇస్రో నిర్ణీత వ్యూహం ప్రకారం స్వయం సమృద్ధి దిశలో దూసుకు వెళ్లింది. చంద్రయాన్ దిశలో ప్రయోగానికి కస్తూరి రంగన్ ఆధ్వర్యంలో తొలి అడుగులు పడ్డాయి. 1998లో భారతదేశ అణు పరీక్ష తరువాత అంతర్జాతీయ స్థాయిలో పలు ఆంక్షలు తలెత్తాయి. వీటిని దౌత్య రీతిలో ఎదుర్కొంటూ అంతరిక్ష ప్రయోగాలను ముందుకు సాగేలా చేయడంలో కస్తూరి ఎంతగానో పాటుపడ్డారు. ఆయన అంతరిక్ష సేవలను గుర్తించిన క్రమంలో ఆయనకు తరువాతి దశలో రాజ్యసభ సభ్యుడిగా నియమించారు. పూర్వపు ప్రణాళిక సంఘం సభ్యులుగా కూడా వ్యవహరించారు. అంతేకాకుండా శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం కమిటీలలో కూడా ఆయన భాగస్వాములు అయ్యారు. డాక్టర్ కె కస్తూరిరంగన్ మరణం తనను కలిచివేసిందని ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం ద్వారా సంతాపం వ్యక్తం చేశారు. భారతీయ శాస్త్రియత, విద్యారంగంలో ఆయన ప్రముఖ దిగ్గజంగా వెలిగారని కొనియాడారు. దేశానికి ఆయన సేవలు ఎల్లవేళలా గుర్తుంటాయి.ఇస్రోకు ఆయన అత్యంత హుందాగా బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. అంతవరకూ నేల చూపులు చూస్తూ వచ్చిన ఇస్రోను ఆయన పరుగులు తీయించారని ప్రధాని కితాబు ఇచ్చారు.

# ఉగ్రవాది దాడి నిరసిస్తూ మానవహారం నిర్వహించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**ప్రజా భూమి, జీలుగుమిల్లి**



జమ్ము కాశ్మీర్ – పహాల్గమ్ లో ఉగ్రవాది దాడికి బలైన భారతీయులకు శాంతి చేకూరాలని, తీవ్రవాద మూకలను తరిమే కొట్టాలని నిరసిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జీలుగుమిల్లి మండల జంక్షన్ లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము , బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, టిడిపి నాయకులు జై వరపు శ్రీరామూర్తి, ప్రసాదు,ఎన్ డి ఏ కూటమి మండల నాయకులు, కార్యకర్తకు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి**



ఎలక్ట్రానికి ఓటింగ్ మిషన్ల గోడౌన్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్ లు భద్రపరిచిన గోడౌన్ ను తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. అనంతరం సెక్యూరిటీ లాగ్ బుక్ ను పరిశీలించి అందులో సంతకం చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాల న్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

# ఉగ్ర దాడిని ఖండిస్తూ ముస్లింల శాంతి ర్యాలీ

**ప్రజాభూమి,బుట్టాయగూడెం**



జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం గ్రామంలో చోటు చేసుకున్న ఉగ్ర దాడిని ఖండిస్తూ ముస్లింలు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఖాలిద్ పహాద్ మస్జిద్ అధ్యక్షుడు షేక్ ఇమామ్, కార్యదర్శి ఎస్ ఏ ఏ బాజీ ఆధ్వర్యంలో స్థానిక ఖాలీద్ పహాద్ మసీదులో శుక్రవారం ప్రార్ధనల అనంతరం పురవీధులలో శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో మసీదు అధ్యక్షుడు ఇమామ్ మాట్లాడుతూ పహాల్గాం అనే ప్రాంతంలో టూరిస్టులను వారి మతాలు, కులాలు ఆధారంగా నిర్ధారణ చేసుకొని, నిర్దాక్షిణ్యంగా హత్యలు చేయడం క్షమించరాని నేరం అన్నారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా, యాత్రికులను నిర్దాక్షిణ్యంగా హత్య చేసి, చంపినందుకు ఆ టెర్రరిస్టులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. అహింసకు, శాంతికి పుట్టినిల్లయిన భారతదేశంలో ఇటువంటి ఉగ్ర చర్యలను కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పేషీ ఇమామ్, పఠాన్ రాజా ఖాన్, బాషా బేగ్, అమీర్ బేగ్, అబ్దుల్ గౌస్, అబ్దుల్ అమ్మి, షేక్ బాజీ( టైలర్), షేక్ అజ్గర్, షేక్ రఫీ, పాల్గొన్నారు.

# చింతలపూడి విద్యార్థిని కానూరు పూజిత పదో తరగతిలో అద్భుత విజయం

**ప్రజాభూమి ఏలూరుప్రతినిధి**



చింతలపూడి స్థానిక గవర్నమెంట్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న కానూరు పూజిత ఇటీవల వెలువడిన 10 వ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది.ఆమె 600 మార్కులకు గాను ఏకంగా 585 మార్కులు సాధించి పాఠశాలకే గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా చింతలపూడి ఇన్స్పెక్టర్ సి. హెచ్. రాజ శేఖర్ , ఎం. ఈ . ఓ.కిరణ్ బాబు ఎస్.ఐ. కుటుంబ రావు పూజితను ప్రత్యేకంగా అభినందించారు.చదువులో ఆమె చూపిన శ్రద్ధ, పట్టుదల అభినందనీయమని వారు కొనియాడారు. అలాగే, పాఠశాల అధ్యాపక బృందం కూడా పూజితను అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.పూజిత సాధించిన ఈ ఘన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.ఆమె తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధ్యమైందని పూజిత తెలిపింది. తన భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతానని ఆమె ధీమా వ్యక్తం చేసింది.

# రేఖపల్లిలో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

**ప్రజాభూమి, వి.ఆర్.పురం.**




రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలో డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల నుండి రేఖపల్లి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మలేరియా అంతం అందరి పంతం, దోమ తెరలు వాడండి దోమకాటు నీవరించండి, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించండి వేపాకు పొగ దోమలకు సెగ, నెట్ కట్టు దోమ పట్టు, నిల్వ వున్నా నీళ్లు దోమలకు పుట్టినిల్లు, దోమకాటు వద్దు దోమతేరా ముద్దు, పరిసరాల పరిశుభ్రత మనందరి భాధ్యత, తరిమి కొడదాం తరిమి కొడదాం దోమల వ్యాప్తిని తరిమి కొడదాం అని నినాదాలు చేసి మానవహారం నిర్వహించి, మలేరియా గురించి ప్రార్ధన చేశారు. ఆయుర్వేదిక్ డాక్టర్ స్వర్ణలత, పి హెచ్ ఎన్ భద్రకాళి, హెచ్ వి పున్నమ్మ, ఏఎన్ఎం లు చంద్రమ్మ, బూబామ్మ, పార్వతి, అనూష, పార్వతి, భీమమ్మ, హెచ్ ఏ లు శ్రీనివాస్, సత్యనారాయణ ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్న సిపిఎం బృందం, పీసా కమిటీ సభ్యులు.

**ప్రజాభూమి, వి.ఆర్.పురం.**



మండలంలోని జల్లివారి గూడెం గ్రామంలో శుక్రవారం పిసా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం. చిన్నబాబు ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి, ఉపాధి కూలీల వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కొలతలు మీటర్ నర ఇవ్వటంతో ఎండాకాలం కావడంతో కూలీలు తవ్వలేక పోతున్నారని వారికి కనీసం టెంటు, మజ్జిగ మెడికల్ కిట్టు ఇవ్వట్లేదని, ఈ ఎండలకు కూలీలు ఎలా పని చేస్తారని, గత కాలంలో టెంటు మజ్జిగ ఇచ్చేవారని ఇప్పుడు అవన్నీ లేవని కూలీలు వడదెబ్బ తగులుతే పరిస్థితి ఏంటని అన్నారు. గుణపం, తట్టలుకి బోనస్ ఇచ్చేవారు కానీ ఇప్పుడు ఇవ్వట్లేదని తక్షణమే వాటికి బోనస్ కట్టి ఇవ్వాలని, రోజువారి కూలి కాకుండా బోనస్ ఇచ్చేవారని ఇప్పుడు ఇవ్వట్లేదని, ఉపాధి పని సంబంధించి ప్లేస్ స్లిప్పులు గతంలో ఇచ్చేవారని ఇప్పుడు అవన్నీ తీసేశారనీ, మీటర్ సిస్టం పెట్టడంతో కూలీలకు రోజువారి ఎంత అమౌంట్ పడుతుందో తెలవట్లేదని తక్షణమే ప్లే స్లిప్పులు ఇవ్వాలని అన్నారు. 11 వారాలుగా కూలీలకు డబ్బులు ఇవ్వలేదని వాళ్ళు ఎలా బతుకుతారని ఉపాధి హామీ కూలీలపై కేంద్రం రాష్ట్రం వారిపై నిర్లక్ష్యం వ్యవహాదని, తక్షణమే వారికి డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఒక కుటుంబానికి రెండు వందల రోజులు కల్పించాలని. రోజువారి కూలికి 600 రూపాయలు ఇవ్వాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో జల్లి రాజు, జల్లి. రత్తయ్య, జల్లి. రాజమ్మ, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# స్పౌజ్ పింఛన్లకు దరఖాస్తు చేసుకోండి: ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన

**ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా మంజూరు చేసే పింఛన్లకు ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. స్పౌజ్ కేటగిరీ కింద రాష్ట్రంలో కొత్తగా 89,788 మందికి పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం శుభపరిణామం అని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్ పొందుతున్న భర్త చనిపోతే భార్యకు తదుపరి నెల నుంచే పింఛన్ అందించేలా ఈ కేటగిరీని ప్రవేశపెట్టి గత ఏడాది నవంబరు నుంచి అమలు చేస్తూ, లబ్ధిదారులకు రూ.4 వేల చొప్పున పింఛన్ పంపిణీ ఎంపీ పేర్కొన్నారు. అయితే 2023 డిసెంబరు 1 నుంచి 2024 అక్టోబరు 31 మధ్య ఉన్న ఇదే కేటగిరీకి చెందిన అర్హులకూ పింఛన్ అందించాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ తాజాగా ఆదేశాలిచ్చిందని ఎంపీ తెలిపారు. అర్హురాలైన మహిళలు భర్త మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు తన ఆధార్ కార్డు వివరాలను సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో అందించాలని ఎంపీ సూచించారు. ఏప్రిల్ 25 నుంచి ఈ నెల 30 లోపు వివరాలతో కూడిన దరఖాస్తు సమర్పిస్తే మే 1న పింఛను సొమ్ము పంపిణీ చేస్తారని ఎంపీ తెలిపారు. గడువు లోపు నమోదు చేసుకోలేని వారికి జూన్ 1 నుంచి చెల్లిస్తారని ఎంపీ వెల్లడించారు. పూర్తి వివరాలకు సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు.

# పాడి, పౌల్ట్రీ పరిశ్రమలతో గిరిజన ఆర్థిక అభివృద్ధి. రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.

**ప్రజాభూమి,బుట్టాయగూడెం.**



పాడి పరిశ్రమ పౌల్ట్రీ పరిశ్రమలతో గిరిజనుల జీవన నాణ్యత, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బుసరాజుపల్లి నియోజకవర్గం క్యాంప్ కార్యాలయం నందు ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనువాసులు ఆధ్వర్యంలో శుక్రవారం హైపర్ ఇంటర్నేషనల్ సంస్థ వారిచే గిరిజన జీవన ఉపాధి,, ఆర్థిక అభివృద్ధి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ గిరిజనుల జీవన నాణ్యత, ఆర్థిక అభివృద్ధి మెరుగుపరచడం కోసం పెరటికోళ్ల పంపిణీ ట్రై కార్ మరియు హైపర్ ఇంటర్నేషనల్ సంస్థ వారి సహకారంతో త్వరలో చేపట్టడం జరుగుతుందని చెప్పారు. పౌల్ట్రీ పరిశ్రమపై అవగాహన కార్యక్రమం ట్రైకార్ ఎండి, హైఫర్ ఇంటర్నేషనల్ సౌత్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్యామ్ కుమార్ సమక్షంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రాజెక్ట్ ఉద్దేశం గిరిజన ప్రజలు తమ యొక్క జీవన విధానాన్ని మెరుగుపరచుకోవటానికి మరియు పోషక విలువలతో కూడిన ఆరోగ్యాన్ని పెంపొందించుకోవటానికి పెరటి కోళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని,ప్రతి గిరిజనరైతు ఈ పథకంలో భాగంగా పెరటి కోళ్లను పెంచుకొని తమను జీవన విధానాన్ని మెరుగు పరుచుకోవాలని, ఆర్థిక స్వావలంబన పెంపొందించు కోవాలని కోరారు, త్వరలో అన్ని గ్రామాలలో హైపర్ ఇంటర్నేషనల్ మరియు బౌ అండ్ యారో స్వచ్ఛంద సంస్థలు ద్వారా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రైకర్ ఎండి మణికుమార్, హైపర్ ఇంటర్నేషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్యామ్ కుమార్, సునీత రంజుల , పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సాయి బుచ్చారావు, బౌ అండ్ యారో సంస్థ కార్యదర్శి మణికంఠ, బుట్టాయిగూడెం, పోలవరం మండలాల రైతులు పాల్గొన్నారు.

# కార్మిక దినోత్సవ గోడపత్రికల ఆవిష్కరణ

**ప్రజాభూమి బుట్టాయిగూడెం.**




సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో శుక్రవారం గోడ పత్రికల ఆవిష్కరణ అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి మాట్లాడుతూ మనిషి మనిషిగా బ్రతకాలంటే ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల విశ్రాంతి,ఎనిమిది గంటలకు దిన చర్య ఉండాలని, ఎనిమిది గంటలకంటే అదనంగా పనిచేసిన పనిలో నాణ్యత ఉండదని అన్నారు. అంతేకాకుండా నిరుద్యోగాన్ని అవకాశంగా తీసుకుని అనేక రంగాల్లో ఇప్పటికీ రోజుకు 12 గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఐటీ రంగంలో మానసిక, శారీరక ఆరోగ్యాలను పణంగా పెట్టి పనిచేస్తున్నారని అన్నారు. ఎక్కడ తక్కువ ఆదాయాలు ఉంటే అక్కడ నుంచి కార్మికుల వలసలు జరుగుతున్నాయన్నారు. మన దేశంలో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉందని, వ్యవసాయ శ్రామికులు గ్రామాల నుంచి భారీగా పట్టణాలకు వలసలు పోతున్నారని, దీనితో పట్టణాల్లో కార్మికుల మధ్య పోటీ పెరిగి, ఆదాయం తగ్గిపోతుందని అన్నారు. వినిమయ అవసరాలు టీవీ, సెల్ ఫోను,ప్రైవేటు విద్య, వైద్య అవసరాలు పెరిగి రెండు మూడు రకాల పనులు చేస్తే గాని బ్రతకలేని పరిస్థితిలు ఏర్పడ్డాయని, దీన్ని అవకాశంగా తీసుకుని కార్మికులకు తక్కువ వేతనం, ఎక్కువ పని గంటల సిద్ధాంతాన్ని పెట్టుబడిదారులు అమలు చేస్తున్నారని అన్నారు. తక్కువ పని గంటలు పనిచేసిన ఉత్పత్తి అనేక రెట్లు పెరిగింది అందుకే అంతర్జాతీయ కార్మిక సంస్థ రోజుకు 7గంటలు చొప్పున వారంలో ఐదు రోజులు అంటే వారానికి 35 గంటలు మాత్రమే పనిచేయాలని తీర్మానించింది. కానీ పెట్టుబడిదారులు లాభాపేక్షాతో దీనిని అమలు చేయడం లేదని మండిపడ్డారు. కార్మికులంతా ఐక్యంగా మే 1న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని వాడవాడలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, చంద్రమ్మ, ముక్కమ్మ, మంగతాయారు, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# పెహల్గామ్ మృతులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

**ప్రజా భూమి, జీలుగుమిల్లి**



దేశం మొత్తాన్ని కంటతడి పెట్టించిన జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపం వ్యక్తం చేస్తూ మండల కేంద్రం జీలుగుమిల్లి రామన్నపాలెం దాసు సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులు ప్రదర్శన జరిగింది. ఈ రాలికి చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొనడం ఐక్యత భావం కనబడుతుంది. ఈ సందర్భంగా దాసు సేవా సంఘం నాయకులు పాముల వరప్రసాద్, నేలటూరి సత్యం మాస్టారు మాట్లాడుతూ పెహల్గామ్ లో అతి దారుణంగా, అన్యాయంగా పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్య అని అభివర్ణించారు. భారతదేశ శాంతి సహనాలకు మారుపేరు అని అన్నారు. ఇలాంటి పిరికిపందల చర్యలకు దేశం భయపడదని అన్నారు. ఇంత దారుణానికి ఒడికట్టిన ఉగ్ర మూకలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉర్ల బాబి, గడ్డం పండు, జెట్టి సత్యనారాయణ, బట్టు కృష్ణ, పాముల లక్ష్మి, కళ్యాణి, నరసింహారావు పోలుకొండ, వీర్నాల విద్యాసాగర్, నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# ఉగ్రవాదులు దాడి లో మరణించిన వారికీ అంబేద్కర్ సెంటర్ వద్ద ఘన నివాళ్లు

**ప్రజా భూమి, వెలేరుపాడు**



జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని, సంజయ్ ఆధ్వర్యంలో పహాల్గమ్ లో జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొనెదల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం, ఎమ్మెల్యే చిర్రి, బాలరాజు పిలుపు మేరకు వెలేరుపాడు లో ఉన్న ఉన్నత పాఠశాల నుండి అంబేద్కర్ ప్రధాన కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ, మానవహారం నిర్వహించడం జరిగింది, ఈయొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి జనసేన ప్రధాన కార్యదర్శి సంజయ్ మాట్లాడుతూ, ఉగ్ర దాడి పిరికి పంద చర్య అని, ఏమి తెలియని అమాయకపు పర్యాటకుల మీద దాడి ఒక పనికి మాలిన చర్య అని, త్వరలోనే ఎన్ డి ఏ ప్రభుత్వం ఉగ్ర దాడికి బదులు తీర్చుకుంటుందని చెప్పారు,ఎన్ డి ఏ కూటమి నాయకులు సంజీవులు మాట్లాడుతూ ఉగ్ర దాడి హెయమైన చర్య అని ఇంత కిరాతకమైన చర్యకు పాల్పడిన వారిని ఉపేక్షించ కూడదని అన్నారు,బీజేపీ వెలేరుపాడు మండల అధ్యక్షులు ఓలేటి, బాలకృష్ణ మాట్లాడుతూ ఇంత కిరాత కంగా వ్యవహరించిన ఉగ్ర వాదులను త్వరలో తుద ముట్టించాలని, ఉగ్రవాద ప్రేరేపిత దేశాలకు సహాయ, సహకారలను నిలుపుదల చేయాలనీ అన్నారు,ఈ కార్యక్రమం లో జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని. సంజయ్, సాయి నవీన్ ప్రవీణ్ బాబు భాను, వెంకట్ రాజేష్ పట్టాల సత్తిబాబు, శ్రీను వెంకీ, అర్జా. సుమన్, బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి,టిడిపి జెడ్పిటిసి సభ్యులు శాఖమూరి. సంజీవులు, తెలుగు యువత అధ్యక్షులు కోటిపల్లి. ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి కట్టం.రాంబాబు ఉపాధ్యక్షులు కురిమల్ల.సుధాకర్, బీరం . అంజి, దొరబాబు, కృష్ణ పసుపులేటి.లక్ష్మయ్య,సలీం, అమరవరపు. వెంకన్న, కురిమెల్ల. కృష్ణ, సలీమ్, కారుటురి. కృష్ణ తదితరులు పాల్గున్నారు.

# మెగా డీఎస్సీ లో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగింది

**షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీ స్పెషల్ డి.ఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి.**

**రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ నియామక చట్టం ఆర్డినెన్స్ జారీ చేయాలి.**

**ప్రజాభూమి, వి.ఆర్.పురం.**




ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందనీ, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ అన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం స్థానిక రేఖపల్లి వద్ద నిర్వహించారు. ఈసమావేశంలో పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ అరకులో ఎన్నికల సభలో ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పస్తామని ఆదివాసులకు హామీ ఇచ్చారు కానీ మెగా డీఎస్సీలో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖలో పోస్టులు నోటిఫై చేశారని ఆదివాసులకు కేవలం ఆదివాసులకు తక్కువ పోస్టులు కేటాయించి నోటిఫికేషన్ విడుదల చేశారనీ, ఆదివాసి షెడ్యూల్ ప్రాతంలో 1/70 చట్టం ప్రకారం శాశ్వత నివాసాలకు అనుమతి లేని గిరిజనేతరులకు పోస్టులు కేటాయించడం ఆదివాసులకు తీరని అన్యాయం, ద్రోహం చేయడమేనని, రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు 100 శాతం ఉపాధ్యాయ నియామకాలు కల్పించుటకు ప్రత్యేక ఆర్డినేన్స్ తీసుకొచ్చి ఆదివాసీ ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసీ నిరుద్యోగులతో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్ లో ఆదివాసీ నిరుద్యోగ యువకులు, ఆదివాసులతో రాష్ట్ర ఏజెన్సీ వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు కారం సుందరయ్య, చిక్కాల రామారావు, పిసా కార్యదర్శి సారా పాండు రాజు, సోడి చందరావు తదితరులు పాల్గొన్నారు.

# యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన తుని మార్కెట్ కమిటీ రధసారధులు

ప్రజా భూమి తుని



మార్కెట్ కమిటీ నూతన రధసారధులు తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీనియర్ నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన అంకంరెడ్డి రమేష్, వైస్ చైర్మన్ అద్దేపల్లి జానకీ గౌరీ, సభ్యులుగా నియమితులైన అత్తి అరుణకుమారి, బొప్పన రాము, దాసరి వెంకట లక్ష్మీ, కాకాడ నాగలక్ష్మి, కోడా వీరవెంకట లక్ష్మీ, కొంగర విశాలాక్షి, లంక సునీల్ రాజ్, రత్నం, పోల్నాటి రూపా, పోతుల రాంబాబు, సంగిశెట్టి సూర్య నారాయణమ్మ, షేక్ అబ్దుల్ రబ్బానీ, వెలగా వీరవెంకట బాలయ్య (రాజబాబు) వారి తూరుపు ప్రతినిధులు యనమలకు కృతజ్ఞతలు తెలియజేసారు. యనమల మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా మార్కెట్ కమిటీ నిర్ణయాలు ఉండాలన్నారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించినాడే ఆరోగ్యం

## మలేరియా అంతం మనతోనే : డాక్టర్ శ్రీలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి,, ఏలేశ్వరం




ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా మలేరియా మహమ్మద్ అంతం మనతోనే అవుతుందని ఏలేశ్వరం మండలం జె. అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు ఎస్ శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ టి.వీరన్న పర్యవేక్షణలో సిహెచ్ఓ పి మాణిక్య కుమారి, హెచ్ వి కే దైవ కృప ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించినాడే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని వారు కోరారు. తద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందడానికి కారకమైన దోమలు అభివృద్ధి కాకుండా నిరోధించవచ్చు అన్నారు. ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవ సందర్భంగా మలేరియా అంతం మనతోనే అనే నినాదాన్ని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు తదితర వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఏలేశ్వరం లో ప్రపంచ మలేరియా దినోత్సవం: మలేరియా అంతం మనతోనే అందరిలో మార్పు వస్తే మలేరియా అంతమవుతుంది






ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

మలేరియా మహమ్మారి అంతం మనతోనే సాధ్యం అవుతుందని యూపీహెచ్ కృష్ణాలయం వీధి ప్రధాన వైద్యురాలు డాక్టర్ ఎం. సౌభాగ్య సరోజ శుక్రవారం పిలుపు నిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ ఎస్. విజయ లక్ష్మి పర్యవేక్షణ లో కే మణి కుమార్ ఫార్మా సిస్ట్, స్టాఫ్ నర్స్ వి సూర్యకాంతం డి ఈ ఓ సాయి దర్శన్ ఎలా టీ జ్యోతి ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సౌభాగ్య సరోజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగతపరి శుభ్రత ,పరిసరాల పరిశుభ్రత పాటించిన నాడే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా ఎప్పటి కప్పుడు వాటిని తొలగించాలని వారు కోరారు. తద్వారా మలేరియా వ్యాధివ్యాప్తి చెందడానికి కారణమైన దోమలు అభివృద్ధి కాకుండా నిరోధించవచ్చు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా మలేరియా అంతం మనతోనే దోమకాటు పెనుముప్పుదోమ పుట్టరాదు దోమ కుట్టరాదు నెట్టు కట్టు దోమ పట్టుఒకేమాట పరిశుభ్రత బాట అనే నినాదం తో పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో ఏ ఎన్ ఎం లు, ఆశాలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లేపల్లి హై స్కూల్ టాపర్‌గా మధు శ్రీలక్ష్మి

ప్రజాభూమి గండేపల్లి



గండేపల్లి మండలం మల్లేపల్లి హై స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచి 529 మార్కులు సాధించి మల్లేపల్లి హై స్కూల్ టాపర్ గా నిలిచిన పోతుల మధు శ్రీలక్ష్మి ని హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుధా మాధురి అభినందించారు. గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వరలక్ష్మి గంగరాజు, ఉప సర్పంచ్ దొమ్మా శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ కంచర్ల సుబ్రహ్మణ్యం, బంధువులు, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు మధు శ్రీలక్ష్మి కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధు శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు గైడెన్స్ లో ఈ విజయం సాధించినట్లు తెలిపింది. తల్లితండ్రుల కు, ఉపాధ్యాయ సిబ్బందికి, ఇతర సిబ్బందికి మధు శ్రీలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేసింది.

# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్

## జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ నిర్వహించినట్లుజగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటూ ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలన మన అందరి బాధ్యత... డాక్టర్ ఎన్.పూజ

ప్రజా భూమి జగ్గంపేట




కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ %చీ%. పూజ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించారు. రాజపూడి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ పూజ వారి యొక్క సిబ్బందితో మలేరియా వ్యాప్తి మరియు నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా అంతం –మనందరి పంతం అంటూ నినదించారు. మలేరియా నిర్మూలన –మనందరి బాధ్యతని డాక్టర్ పూజ అన్నారు.

# తేట గుంటలో హిందూ సైన్యం ఆందోళన

ప్రజాభూమి తుని



కాకినాడ జిల్లా తుని మండలం తేటగుంట గ్రామంలో హిందూ సైన్యం ఆధ్వర్యంలో యువత అధిక సంఖ్యలో హాజరై కొవ్వొత్తుల ర్యాలీ చేసి ఉగ్రవాదులు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హిందూ సైన్యం యువకులు మాట్లాడుతూ హిందువులంతా ఐక్యంతో హైందవ శంఖారావం పూరించి పాకిస్తాన్ తుద ముట్టించాలని తెలిపారు. భారతదేశంలో ఉన్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహల్గాం పర్యాటక ప్రాంతంలో ప్రపంచవ్యాప్తంగా పర్యాటకు లు సందర్శిస్తూ ఉంటారన్నారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 రద్దు చేయడంతో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందినట్లు చెప్పారు. ఈ విషయంపై పాకిస్తాన్లో ఉగ్రవాద మూకలు జీర్ణించుకోలేకపోయారన్నారు. ఈ నేపథ్యంలో పహల్గాం పర్యాటక ప్రాంతానికి వచ్చిన హిందువులనుఅతికిరాకంగా చంపారన్నారు. నువ్వు హిందువా ముస్లింవా అంటూ వస్త్రాలు విప్పి వికృత శేష్టలతో హిందువులను హతమార్చడం ఈ విషయంలో భారత యువతకు మ్రింగుడు పడటం లేదన్నారు. ప్రధానమంత్రి మోడీకే వాళ్ళు సవాలు విసిరారని అఖండ భారతదేశంలో నరేంద్ర మోడీ కులమత జాతులకు సమానంగా దక్షతతో కూడిన మంచి పరిపాలన అందిస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఒత్తిళ్ళు ఎదురైతే మోడీ పిలుపుమేరకు హిందువులంతా ఏకమై పాకిస్థాన్ పై హైందవ శంఖారావం వినిపిస్తామన్నారు. ఇప్పటికైనా హిందువులంతా కళ్ళ తెరిచి హిందువులకు జరిగిన అన్యాయానికి ప్రతీ కారం తీర్చుకునేందుకు సిద్ధంగా ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి హిందువుల ఐక్యత తెలియ జేద్దామని ఈ సందర్భంగా హిందూ సైన్యం యువకులంతా తమగళం వినిపించారు.

# సంక్షేమం... అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

**పిఠాపురంలో 9 నెలల్లోనే రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టాం**

**శాంతిభద్రతల విషయంలో రాజీ పడేదే లేదు**

**పిఠాపురంలో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్**

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం








కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం కూటమి ప్రభుత్వం సమష్టిగా పని చేస్తుందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతుందని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి ముందుకు సాగుతామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం పిఠాపురం ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించే పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పిఠాపురంలో 9 నెలల్లోనే రూ.100 కోట్లపైగా అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో పిఠాపురం ప్రజల కోరిక మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీని నెరవేర్చే నిమిత్తం తొమ్మిది నెలల్లోనే రూ.34 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. అదే విధంగా నూతనంగా రెండు కొత్త బ్లాకులు, ఓపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, ఆధునాతన మెషీన్లు అందుబాటులోకి తీసుకురానున్నామని, ఆసుపత్రిలో నూతనంగా డెర్మటాలజీ, ఈఎన్టీ, ఆప్తమాలజీ, రేడియాలజీ, పెథాలజీ విభాగాలు ఏర్పాటు చేసి అందుకు సంబంధించి 66 కొత్త పోస్టులు మంజూరు చేశామన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని 3 లక్షల మంది ప్రజలతోపాటు చుట్టు పక్కల ఆరు మండలాల ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మాట నిలుపుకొనే ప్రభుత్వం. గతంలో గొల్లప్రోలు సభలో ఇచ్చిన హామీ మేరకు, నేడు ఉప్పాడ కొత్తపల్లి మండలంలో సామాన్య ప్రజలు తక్కువ ఖర్చుతో వివాహాలు జరుపుకొనేందుకు వీలుగా రూ.2 కోట్ల అంచనా వ్యయంతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. నిర్మాణ పనులు వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ఈ కళ్యాణ మండపం ద్వారా చుట్టు పక్కల గ్రామాలలో సుమారు పది వేల కుటుంబాలకు అతి తక్కువ రుసుముతో వివాహాది శుభకార్యాలు చేసుకునే సౌకర్యం లభిస్తుందన్నారు.

## రైల్వే వంతెన నిర్మాణం కూడా కేంద్ర సహకారంతో త్వరలో పూర్తి చేస్తాం

పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని జగ్గయ్యచెరువు ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఆ ప్రాంతంలో మంచినీటి వెతలు తీర్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. పారిశుధ్యం, డ్రైన్లు, మురుగు నీటి నిర్వహణ పనులకు చేపట్టనున్నాము. పిఠాపురం నియోజకవర్గంలో రక్షిత త్రాగు నీటి సరఫరా, రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, వీధి దీపాల నిర్వహణ, పార్కుల అభివృద్ధి కొరకు పిఠాపురం మున్సిపాలిటీ కి రూ.3 కోట్లు, గొల్లప్రోలు నగర పంచాయతీకి కోటి రూపాయిల నిధులు మంజూరు చేశాం. నేడు శ్రీకారం చుట్టిన రూ.100 కోట్ల విలువగల పనుల ద్వారా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని రెండు లక్షల మంది ప్రజలకు లబ్ది చేకూరుతుంది. సుమారు 25 వేల మందికి ఉపాధి లభిస్తుంది.

## ఉప్పాడ కొత్తపల్లిలో టీటీడీ కళ్యాణ మండపానికి, ఆలయ పనులకు శంకుస్థాపన

పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లిలో నూతనంగా రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్న టిటిడి కళ్యాణమండపానికి శుక్రవారం ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన పవన్ కళ్యాణ్ ముందుగా టిటిడి నూతన కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటు గొల్లప్రోలులో రూ.1.32 కోట్లతో నిర్మించ తలపెట్టిన శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రాకార మండపానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేసి, పూజలు చేశారు. అలాగే చేబ్రోలులో శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో రూ.48 లక్షలతో రథశాల, కాలక్షేప మండప నిర్మాణానికి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన గావించారు. కళ్యాణ మండపం నిర్మాణ నిమిత్తం ఎకరా స్థలాన్ని విరాళంగా అందించిన విశ్రాంత ఉద్యోగి డాక్టర్ సాంబశివరావుని పవన్ కళ్యాణ్ అభినందించి, సత్కరించారు. అందరికీ ఉపయోగపడే పని నిమిత్తం విలువైన స్థలాన్ని విరాళంగా అందించడం గొప్ప వ్యక్తిత్వమని డాక్టర్ సాంబశివరావుని ఆయనను అభినందించారు. అనంతరం అక్కడే పలు వినతులు తీసుకొని, నాయకులతో మాట్లాడారు.

## ఉచిత టార్పాలిన్లతో రైతులకు అండ

పిఠాపురం నియోజకవర్గంలోని 3,456 మంది మహిళలకు రూ.8.64 కోట్ల విలువైన కుట్టు మిషన్లను ఈ రోజు పంపిణీ చేశాం. అకాల వర్షాల ప్రభావం నుంచి రైతులను ఆదుకునేందుకు, పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని చిన్న, సన్నకారు రైతుల ధాన్యాన్ని రక్షించేందుకు రూ. 26 లక్షల వ్యయంతో 2 వేల టార్పాలిన్లు రైతులకు ఉచితంగా అందజేశాం. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రైతుల సమయాన్ని ఖర్చులను తగ్గించే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందిస్తున్నాం. ఈ మేరకు పిఠాపురం నియోజకవర్గం.పరిధిలోని రైతులకు రోటోవేటర్లు, పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లు తదితర పరికరాలను పంపిణీ చేశాం. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 25 వేల ఎకరాల్లో రైతులకు మేలు చేకూరుతుంది.

## స్నేహిత్, నేహాంజనిలకు అభినందనలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలో 94వ ర్యాంకు సాధించిన పిఠాపురం పట్టణానికి చెందిన చెక్కా స్నేహిత్, ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకుగాను 600 మార్కులు సాధించి రికార్డు సృష్టించిన కాకినాడ విద్యార్థిని యాళ్ళ నేహాంజని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ వారి ఇరువురిని అభినందించారు. కాకినాడ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తోన్న కళ్యాణమండపము శంకుస్థాపనకు సంబంధించిన బ్రోచర్ ను పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్, మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), పిఠాపురం నియోజకవర్గ సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు పెండెం దొరబాబు, మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, బీజేపీ ఇంఛార్జ్ కృష్ణంరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎస్పీ జి.బిందు మాధవ్ ఇతర ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

# పకృతి వ్యవసాయంతో పంటలు పండిస్తున్న పాలచర్ల నాగేంద్ర చౌదరికి ఆదర్శ రైతు అవార్డు ప్రధానం



ప్రజా భూమి జగ్గంపేట

గోకవరం మండలం మల్లవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆదర్శ రైతుగా ప్రకటించి ఘన సన్మానం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం మార్కెటింగ్ ఎంటి అబ్బులు, జి ఉమాదేవి ఈ కార్యక్రమానికి మల్లవరం సర్పంచ్ విడుదల లక్ష్మీ అర్జునరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఇక్కడ పూర్తిగా సేంద్రీయ విధానంలోనే పంటలు సాగు చేస్తున్నానని. ఎప్పటికప్పుడు ఆధునిక విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించామన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించి పంటలను సాగు చేయడం వల్ల పెట్టుబడులు పెరగడమే కాకుండా భూమి భౌతిక పరిస్థితి దెబ్బతింటుంది అని అన్నారు. పంటలకు మేలు చేసే పలు రకాల పురుగులు, కీటకాలు నశిస్తాయి. మరోవైపు ఎరువులు, పురుగు మందులు వినియోగించి పండించిన పంటలపై.. ముఖ్యంగా కూరగాయలు, ఆకు కూరలపై వీటి అవశేషాలు వుంటాయి. వీటిని ఆహారంగా తీసుకుంటే పలురకాల దీర్ఘకాలిక వ్యాధులబారిన పడే ప్రమాదం వుందని శాస్త్రవేత్తలు పరిశోధనల ద్వారా నిర్ధారించారు అని అన్నారు. దీంతో పంటల సాగులో రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు వినియోగించకూడదని సుమారు పదేళ్ల క్రితం నిర్ణయించుకున్నాను. ఇదే సమయంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రకృతి సాగును ప్రోత్సహించింది. దీంతో సేంద్రీయ వ్యవసాయంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాను. ద్రవ జీవామృతం, ఘన జీవామృతం, కషాయాలు తయారు చేసి వినియోగిస్తున్నాను. వీటి కోసం దేశవాళీ గోవులను కొనుగోలు చేసి పోషిస్తున్నాను అని నాగేంద్ర చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయ టీం సభ్యులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# మే 10న జాతీయ మెగా లోక్ అదాలత్

## అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు మే 10వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ తెలిపారు. రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకున్నందుకు లోక అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. చెక్ బౌన్స్, భూతగాదా, బ్యాంక్, మున్సిపాలిటీ తదితర కేసులతోపాటు రాజీ కాదగిన క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవచ్చు అన్నారు. మే 10వ తేదీ ఉదయం 11 గంటలకు జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# జమ్మూకాశ్మీర్ లో ఉగ్రదాడి హేయమైన చర్యలు

## -క్రైస్తవులు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జమ్మూకాశ్మీర్, అనంతనాగ్ జిల్లా పెహల్గామ్ సమీపంలో భారత పౌరులు, టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్య అని హిందూపురం క్రైస్తవ పాస్టర్లు, నాయకులు విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం ఉగ్రదాడిని ఖండిస్తూ క్రైస్తవుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ లో మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అన్యం, పుణ్యం ఎరుగని టూరిస్టులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద సంస్థలను వెంటనే శిక్షించాలని, నిర్మూలించాలన్నారు. ఈ విషయంలో యుద్ధానికైనా వెనకాడకుండా పోరాడాలని, దీని కోసం యావత్తు భారతీయులందరూ నడుము కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్. పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ సూర్యప్రకాష్ స్టీఫెన్ రాజ్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, దేవరాజ్, జేమ్స్, సాల్మన్ రాజ్, దేవరాజ్ ఆంజనేయులు, డేవిడ్, డ్యానియల్ తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనకు ఐక్యంగా కృషి చేద్దాం

## -అవగాహన ర్యాలీలో వైద్యురాలు అయిషా తస్లీమ్ పిలుపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మలేరియా మహమ్మారి మనతోనే అంతం కావాలని, మలేరియా నిర్మూలన కోసం ఐక్యంగా కృషి చేద్దామని లక్ష్మీపురం ఆరోగ్య కేంద్రం ఇంచార్జి వైద్యధికారిణి అయిషా తస్లీమ్ పిలుపు నిచ్చారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం లక్ష్మీపురంలో పట్టణ ఆరోగ్య ఉపకేంద్రం వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు అయిషా తస్లీమ్ మాట్లాడుతూ, గత 2007 పపంచ ఆరోగ్య సమావేశంలో డబ్ల్యూహెచ్ఓ సభ్య దేశాలు ప్రతియేటా ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ప్రారంభించాయన్నారు. మలేరియా నివారణ, నియంత్రణ కోసం నిరంతర పెట్టుబడి రాజకీయ నిబద్ధత అవసరాన్ని హైలైట్ చేయడానికి ఇది ఒక సందర్భంగా ఆమె పేర్కొన్నారు. మలేరియా నిర్మూలన దిశగా పురోగతిని వేగవంతం చేయడానికి, ప్రపంచ విధానం నుండి సమాజ చర్య వరకు అన్ని స్థాయిలలో ప్రయత్నాలను తిరిగి శక్తివంతం చేయడానికి ఒక అట్టడుగు ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. 2015-16 లో మలేరియా రహితంగా ధృవీకరించబడిన మాల్దీవులు, శ్రీలంక విజయం గర్వకారణంగా మిగిలిపోతుందని తెలిపారు. తొమ్మిది స్థానిక దేశాలలో నాలుగు దేశాలు భూటాన్, భారతదేశం, నేపాల్, తైమూర్, లెస్టే లు 2015 నుండి మలేరియా 3 శాతం కంటే ఎక్కువ తగ్గింపును సాధించాయన్నారు. తైమూర్-లెస్ట్, భూటాన్ నిర్మూలన అంచున ఉన్నాయన్నారు. మలేరియా రహిత సమాజానికి మనం అందరం కలిసికట్టుగా పాటు పడదామని పిలుపునిచ్చారు. దీని కోసం ప్రజలందరు ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని, పడుకునేటప్పుడు దోమతెరలు తప్పని సరిగా వాడాలని తెలిపారు. పి ల్లలకు చేతులు, కాళ్లకు నిండుగా ఉండే దుస్తులు వేయాలని. సొంత చికిత్స చేయకుండా, దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని సంప్రదించి రక్త పరీక్ష చేయించుకోవాలని.. వైద్యులు సూచించిన మందులు తప్పనిసరిగా వాడాలని ప్రజలకు తెలిపారు. పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ, ప్రతి ఇంటికి మెష్ తో కూడినటువంటి తలుపులు కిటికీలను అమర్చుకోవాలన్నారు. అదే విధంగా రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలన్నారు. మలేరియాకు సంబంధించిన పరీక్షలు, అవసరమైన చికిత్సలు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఓ ముస్తఫాతో పాటు వైద్య ఆ రోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలి

## -సిపిఎం కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## -సిపిఎం జిల్లా నాయకులు జెడ్ పి శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సిపిఎం కాలనీలో ఇల్లు లేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు వెంటనే ఇంటి పట్టాలను మంజూరు చేయడంతో పాటు కాలనీ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు జెడ్ పి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి రీలే దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్ పి శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ లు మాట్లాడుతూ,హిందూపురం పట్టణ సమీపంలోని సిపిఎం ఆధ్వర్యంలో కొల్లకుంట సమీపంలో సొంతిల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలాలు కేటాయించాలని భూ పోరాటం ద్వారా గుడిసెలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఆ స్థలాల్లో ఇంటి పట్టాలను మంజూరు చేయించాలని కోరుతూ వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలను చేయడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు ఆందోళన చేసి బాలయ్య పిఎలకు సైతం సమస్యను వివరించామని తెలిపారు. అయినప్పటికి సొంతిల్లు లేని వారికి అధికారులు ఇంటి పట్టాలను మంజూరు చేయక పోగా పోలీసులను అడ్డుపెట్టకుని అప్పులు చేసి వేసుకున్న గుడిసెలను అర్ధరాత్రి నిర్దాక్షణ్యంగా కూల్చారన్నారు. అధికారులు, పాలకులు న్యాయం చేయక పోవడంతో సిపిఎం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల పోరాట కమిటీ గత ఫిబ్రవరి నెలలో హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. పరిశీలన చేసిన న్యాయస్థానం పేదలకు న్యాయం చేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అయినప్పటికి హైకోర్టు ఉత్తర్వులను ఇంత వరకు అమలు చేయలేదన్నారు. వెంటనే హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలన్నారు. దీంతో సిపిఎం కాలనీలో పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఇల్లు నిరుపేదలు గుడిసెలను వేసుకుని నివాసం ఉంటున్నారని, వారందరికి అవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించి, వీధి దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పేదలందరితో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలను చేస్తామన్నారు. ఈ దీక్షల్లో కెవిపిఎస్ రాయుడు, రామాంజి, నరసింహ, సరస్వతి, అంజలి, రత్నమ్మ, ఆంజనేయులు, మూర్తి, శాంతమ్మ, న ఎనీత, లక్ష్మీదేవమ్మ శ్యామలతో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.



# ఎన్నికలను తలపిస్తున్న ప్రైవేట్ పాఠశాలల ప్రచారాలు-కట్టడి చేయకపోతే ఆందోళనలు

## -ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు పడుతున్న తాపత్రయం ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తోందని ఎస్.ఎఫ్.ఐ కన్వీనర్ ఆఫ్రిద్, కో కన్వీనర్ అజ్మల్ ఆరోపించారు. శుక్రవారం హిందూపురం పట్టణంలోని సిపిఎం కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ఇంటింటా అడ్మిషన్స్ ప్రచారం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలోనే కాకుండా నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ నారాయణ, చైతన్య, లోటస్, దీప్తితో పాటు ఇతర ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు గత పది రోజులుగా కాకుండా మొన్నటి రోజునే పది ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వం వెలువడించడంతో విద్యార్థుల మార్కులు చూపిస్తూ తమ స్కూల్స్ గొప్పంటూ తమ స్కూల్స్ లో ఉంటే ఇలాంటి మార్కులు వస్తాయంటూ అన్ని పాఠశాలలు బృందాలుగా ఏర్పడి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ యాజమాన్యాలు జూన్ మొదటి వారం నుండి అడ్మిషన్లు చేసుకునే వెసులబాటు విద్యాశాఖ కల్పిస్తే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మాత్రం తల్లిదండ్రులకు స్కూలు గొప్పలు చెబుతూ అడ్మిషన్లను సేకరించి పనిలో నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ముందుగానే ప్రైవేట్ పాఠశాలల నిర్వహకులు పాఠ్యపుస్తకాలను వ్యతిరేస్తూ డబ్బులు దోచుకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి హిందూ పురం నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న మండలాల ఎంఈఓ లు అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహిస్తూ అడ్మిషన్లు సేకరిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ పై చర్యలు చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆయా పాఠశాల లో ఎదుట ప్రత్యక్ష ఆందోళనలకు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బిలాల్, ఇస్మాయిల్, పాల్గొన్నారు.

# హిందూపురం అభివృద్ధికి ప్రతిపాదనలు

## -సీఎంను కలిసి వివరించిన బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ పావులూరి శ్రీనివాసరావులు శుక్రవారం విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ని కలిసి పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను ఇచ్చి, సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రితో మాట్లాడుతూ, గత 5 సంవత్సరాలుగా హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని. దీంతోపాటు హంద్రీనీవా కాలువ ద్వారా నియోజకవర్గంలో ఉన్న అన్ని చెరువులకు నీళ్లు నింపాలంటే కాలువలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. హంద్రీనీవా కాలువల సమగ్ర అభివృద్ధి కోసం రూ. 1140 అవసరం ఉందని దీనికి సంబంధించి సమగ్ర ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి అందించామన్నారు. దీంతో పాటు 2014 -19 మధ్యకాలంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో హిందూపురం పట్టణంలో అంతర్గత రహదారులతో పాటు మురుగు కాలువల అభివృద్ధి కోసం రూ. 65 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అయితే గత ప్రభుత్వం నిధులను విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అప్పటికి ఇప్పటికి ధరలు పెరగడంతో ప్రతిపాదన అంచనాలు పెరిగాయని దీనికోసం రూ. 95 కోట్లు అవసరం ఉందని సీఎంకు తెలిపామన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి పూర్తిస్థాయిలో నీటి సరఫరా అవుతున్నప్పటికీ పట్టణంలో ప్రతి ఇంటికి అందించలేకపోతున్నామని, ప్రతి ఇంటికి అందించాలంటే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణాలతో పాటు పట్టణంలో ఉన్న పైప్ లైన్ మొత్తం మార్చాల్సి ఉందని, దీని కోసం రూ.136 కోట్లతో ప్రతిపాదనలను ఇచ్చి వివరించామన్నారు. పట్టణంలో ఉన్న ప్రధాన రహదారుల విస్తీర్ణతో పాటు అభివృద్ధి కోసం ఆహుడా నుంచి నిధులు కావాలని కోరడం జరిగింది. అయితే అహుడాలో నిధులు లేవని వారు తెలిపారు. రైల్వే రోడ్డు తో పాటు ఇతర ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం రూ 15 కోట్లు కావాలని కోరడం జరిగింది. మొత్తం రూ. 1400 కోట్లకు సంబంధించి వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి ఇచ్చి సమగ్రంగా వివరించడం జరిగింది అన్నారు. దీనిపై స్పందించిన ఆయన పట్టణంలో రోడ్లు, మురుగు కాలువల అభివృద్ధికి సంబంధించి రూ. 95 కోట్లు నిధులు మంజూరు చేశామని, ఆర్థిక శాఖలో ఆలస్యం అవుతున్నది మరో మూడు రోజుల్లో నిధులను విడుదల అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని, దీంతోపాటు నీటి సమస్య పరిష్కారం కోసం కోరిన రూ 136 కోట్లు విడుదల అయ్యే విధంగా చూస్తామని, పట్టణంలో ఉన్న ప్రధాన రహదారుల విస్తీర్ణ, అభివృద్ధికి సంబంధించి రూ. 15 కోట్లు సైతం అధికారులతో చర్చించి మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వివరించినట్లు తెలిపారు. ఇక హంద్రీనీవా కాలువల అభివృద్ధికి సంబంధించి ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి ఆ నిధులను సైతం కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వారు తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రాతినిత్య వహించిన హిందూపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని చర్యలను తాము తీసుకుంటామని తెలిపినట్లు వివరించారు. ఈ నిధులు విడుదలైన వెంటనే పనులను ప్రారంభించి, త్వర తగితిన పూర్తి చేసి, రాష్ట్రంలోనే హిందూపురం నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని చర్యలు బాలకృష్ణ తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పారిశ్రామిక ప్రగతి సాధిద్దాం

- ప్రతి కుటుంబంలో ఒక మహిళను పారిశ్రామికవేత్తను చేయాలన్నదే లక్ష్యం
- స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- ప్రతి పారిశ్రామికవేత్తా పది మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి
- స్వర్ణాంధ్ర ఏ 2047, పీ-4 అమల్లో జిల్లాను అగ్రగామిగా, ఆదర్శవంతంగా నిలుపుదాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని ప్రగతి పథంలో పయనింపజేసేందుకు, పెద్దఎత్తున పెట్టుబడులను, వ్యవస్థాపకతను, ఉపాధిని, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని గొప్ప ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నామని, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పారిశ్రామిక ప్రగతి సాధిద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం విజయవాడ రైతు శిక్షణ కేంద్రంలో ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్తపై ఏర్పాటుచేసిన కార్యశాలను కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. మహిళల సారథ్యంలో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న వివిధ సంస్థలు ఏర్పాటుచేసిన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా ఓ చిన్న ఆలోచనను గొప్ప ప్రాజెక్టుగా మలిచి విజయవంతమైన వ్యాపారంగా తీర్చిదిద్దడంలో మహిళా పారిశ్రామికవేత్తల అసోసియేషన్ (ఏఎల్ఈఏపీ) పోషిస్తున్న కీలకపాత్రను అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటికే పరిశ్రమలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఎనిమిది మంది పారిశ్రామికవేత్తలు తమ కార్యకలాపాలను వివరిస్తూ భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే మహిళలను చేయిపట్టి నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పునర్భవ శక్తివేల్ (పునర్భవ సస్టైనబుల్ ప్రొడక్ట్స్), సీహెచ్ జితేంద్రియ (ఆకృతి బయోగ్రీన్), కీర్తన (9 నట్జ్), మాధురి (శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్), శ్రీకాంత్ (శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్), నవీన్ (ట్విల్స్), డి.విజయదుర్గ (శ్రీ సహస్ర ఇండస్ట్రీస్), పార్వతి (మన అర్బన్ బౌల్).. స్వయం సహాయక సంఘాల మహిళలకు విలువైన సూచనలు ఇచ్చారు. చేతిలో చిల్లిగవ్వ లేకున్నా పారిశ్రామికవేత్తగా ఎదిగి తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పం, ఆలోచనకు ఆశయం తోడైతే విజయవంతంగా ముందుకెళ్లొచ్చని పారిశ్రామికవేత్తలు స్పష్టం చేశారు.

పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా..

కార్యశాల ఉద్దేశాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మీడియాకు వివరించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సుస్థిర అభివృద్ధికి, పేదరికం లేని రాష్ట్ర ఆవిష్కరణకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. ఈ లక్ష్యాలను చేరుకునే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో ముందుకెళ్తున్నారన్నారు. జిల్లాలోని దాదాపు 4.50 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకూ అవగాహనకల్పించడం జరుగుతుందని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలనేదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

2047 నాటికి రూ. 55 లక్షల తలసరి ఆదాయం లక్ష్యం:

2024-25లో ఎన్‌టీఆర్ జిల్లా తలసరి ఆదాయం రూ. 2.52 లక్షలుగా ఉందని.. 2047 నాటికి రూ. 55 లక్షల తలసరి ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారానికి కృషిచేయాల్సిన అవసరముందన్నారు. వయసు, విద్యార్హతలతో సంబంధం లేకుండా ఆలోచన, ఆశయంతో పాటు కష్టపడే మనస్తత్వం ఉన్న వారందరికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం, అధునాతన శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, జిల్లా గ్రామీణ సమాఖ్య అధ్యక్షులు కల్పన, అర్బన్ సమాఖ్య అధ్యక్షులు మీనాక్షి, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సారథి కనకదుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్నా క్యాంటీన్

## - నిర్వహణపరంగా లోటుపాట్లు లేకుండా నిరంతర పర్యవేక్షణ

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజభూమిప్రతినిది,విజయవాడ:



పేదలకు కడుపు నిండా భోజనం పెడుతూ అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్లలో నిర్వహణ పరంగా లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్‌లక్ష్మీశ శుక్రవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సింగ్‌నగర్ అన్నా క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు పరిశుభ్రమైన స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను కూడా పరిశీలించారు. క్యూలైన్లో నిల్చొని స్వయంగా రూ. 5 టోకెన్‌ను కొనుగోలు చేసి అల్పాహారాన్ని రుచి చూశారు. అల్పాహార నాణ్యత ఎలా ఉందో అక్కడికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. ఆహారం తిన్నాక క్యాంటీన్‌లో కల్పించిన సౌకర్యాలు, ఆహార శుచి, రుచి ఎలా ఉందో లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను తీసుకునే ప్రక్రియను పరిశీలించడంతో పాటు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి స్వయంగా అభిప్రాయం తెలియజేశారు. క్యాంటీన్‌లో ప్రతిరోజూ పారిశుద్ధ్యం, పరిశుభ్రత ఎలా ఉంది? ఆహారం నాణ్యత ఎలా ఉంది? సరైన సమయానికే క్యాంటీన్ తెరుస్తున్నారా? వంటి వివరాలు పొందుపరచాలని, దీనివల్ల మరింత మెరుగ్గా సేవలందించేందుకు వీలవుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం ఆవకాశం కల్పించిందన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంతమవుతుందని.. ప్రభుత్వ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో సేవలందించాలని సూచించారు. పటిష్ట పర్యవేక్షణతో అన్నా క్యాంటీన్ల ద్వారా పూర్తిస్థాయిలో సంతృప్తికరమైన సేవలు అందించేలా చూస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ, మానవహారం

ప్రజా భూమి తొండూరు



25వ తేది ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా తొండూరు యందు డాక్టర్ ఆరిపుల్లా ఆధ్వర్యం లో వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ మహిళా శిశుశంక్షేమ శాఖ, స్వయం సహాయక బృందాలతో కలిపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ వరకు మలేరియా అంతం ..మన పంతం, చిన్న దోమ పెద్ద ప్రమాదం, దోమతెర కట్టు.. దోమలను తరిమికొట్టు,లాంటి నినాదాలతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 2030 నాటికి భారతదేశం మలేరియా లేని దేశం గా గుర్తింప బడాలంటే ప్రభుత్వ రంగ సంస్థలు,స్వచందసేవ సంస్థలతో పాటు ప్రజల సహకారం ఎంతో అవసరమని కావున పరిసరాల పరిశుభ్రత పాటించడం,నీటినిల్వలు లేకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే గా పాటించడం, చెత్త చెదారం గుంతలలో నీరు నిల్వ లేకుండా చేయడం. మురికినీరు నిల్వ లేకుండ చేయడం ,దోమ తెరలు వాడుట ద్వారా దోమలను నివారించి అందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మా ,కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ ,హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, సూపర్వైజర్ శశికళ ,ఆరోగ్య సిబ్బంది , సాయిప్రతాప్ రెడ్డి, ప్రవీణ మహిళా పోలీసు ,ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## మలేరియా దినోత్సవంపై అవగాహన ర్యాలీ

### - తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా.పృధ్వీకుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



మలేరియా వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా.పృధ్వీకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్మోడియం పరాన్నజీవి ద్వారా సోకిన ఆడదోమ కుట్టడం వల్ల మలేరియా వస్తుందన్నారు. నిల్వ ఉన్న నీటిలో ఈ దోమ పెరిగి వ్యాధిని వ్యాప్తి చేస్తుందన్నారు. దోమ రాత్రి వేళల్లో కుడుతుందని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా మాట్లాడుతూ నీటి నిల్వ తొట్లు, కుళాయి వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారానికి ఒకసారి డ్రైడే తప్పనిసరిగా పాటించాలన్నారు. అలాగే ఇంటి పరిసర ప్రాంతాల్లో శుభ్రత, పలు చర్యలు తీసుకోవాలని కోరారు. సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫకృద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య, ఏఎన్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

## మరింత కృషితో పతకాలు సాధించాలి- ఎంఇఓలు జాఫర్, స్టాలిన్

### - రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో భవిత విద్యార్థులు






ప్రజాభూమి, వేంపల్లె

భవిత దివ్యాంగ కేంద్రంలో చదువుతున్న విద్యార్థులు క్రీడా పోటీల్లో రానించి మరింత కృషితో మంచి పతకాలు సాధించాలని వేంపల్లె మండలం విద్యాశాఖ అధికారులు జాఫర్ సాదిక్, స్టాలిన్ ఐజాక్ లు ఆకాంక్షించారు. శుక్రవారం భవిత దివ్యాంగుల కేంద్రం విధ్యార్థులను ఎంఇఓలు అభినందిస్తూ స్వీట్లు తినిపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఈనెల 21,22,23 తేదిలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విజయవాడలో రాష్ట్రస్థాయి క్రీడా పోటిలు నిర్వహించారు. ఈ పోటీల్లో వేంపల్లె భవిత దివ్యాంగుల కేంద్రం విధ్యార్థులు పాల్గొన్నారు. విధ్యార్థి వెంకటతేజ 50,100 మీటర్ల పరుగు పోటీల్లో రెండో స్థానం కైవసం చేసుకోగా, సైక్లింగ్ రేస్ పోటీల్లో రాజ్ కుమార్ మూడో స్థానంలో నిలిచి పతకాలు సాధించారు. వీరి పట్ల సమగ్ర శిక్ష జిల్లా ఐఇ కోఆర్డినేటర్ రమణమూర్తి, స్థానిక ఎంఇఓలు జాఫర్ సాదిక్, స్టాలిన్ ఐజాక్ లు హర్షం వ్యక్తం చేసి, అభినందించారు. ఎర్రగుంట్లకు చెందిన ఐఇఆర్పీ బి.రవికుమార్ వీరికి శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయి పోటీలకు తీసుకెళ్లారు. వీరితో పాటు ఐఇఆర్పీ కృష్ణవీర బ్రహ్మం వెళ్లారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె భవిత కేంద్రం ఐఇఆర్పీలు యశోద, సుజాత, ఫిజియోథెరపి డా.ఆనంద్, విద్యా వనరుల కేంద్రం సిఆర్పిలు నాగరాణి, కళ్యాణి, సూర్యకుమారి, సిబ్బంది అబ్దుల్ ఖాదర్, కవిత, మాధవి, భవిత విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆలయాలలో హుండీల లెక్కింపు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో, ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం హుండి లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ ఈఓ రమణ, నంది మండలం కొండ గంగమ్మ తల్లి టెంపుల్ ఈవో మారుతి ప్రసాద్, గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయం హుండీ ఆదాయం 74,682 రూపాయలు, పడమటి ఆంజనేయ స్వామి దేవా లయ హుండీ ఆదాయం 43,642 వచ్చినట్లు వారు తెలిపారు. రెండు దేవాలయాలకు సంబంధించి 118,324 రూపాయలు వచ్చినట్లు వార్తలు తెలిపా రు. అలాగే అంకాలమ్మ తల్లి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థాన చైర్మన్ ప్రసాద్ ఆధ్వర్యంలో హుండి లెక్కింపు చేసినట్లు వారు తెలిపారు.అంకాలమ్మ తల్లి హుండి ఆదాయం ఒక లక్ష 21,960 రూపాయలు వచ్చినట్లు వారు తెలిపారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యమని ఎంపీడీవో రామాంజనేయ రెడ్డి అన్నారు.శుక్రవారం పులివెం దుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె, నల్లగొం డ వారి పల్లె గ్రామాలలో ఆయన పర్యటిం చారు. రోడ్లపై ఉన్న మురుగునీరు చెత్తాచెదారాలను తొలగింప చేయించి రోడ్లను పరిశుభ్రంగా ఉంచడం జరిగిందన్నారు. అలాగే నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగిందన్నారు. గ్రామాల్లోని ప్రజలు కూడా రోడ్లను కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రజలు కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎప్పుడైతే రోడ్డు అపరిశుభ్రంగా ఉంచుతారో అప్పుడు దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నా రు. అందువల్ల గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు వచ్చిన వెంటనే అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా జనసేన పార్టీ మానవ హారం - పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో పాటు జన సైనికులంతా జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాదుల దాడులను ఖండిస్తున్నామని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలో ఉగ్రవాద దాడులకు నిరసనగా మానవ హారం చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ భారత దేశం ప్రపంచ దేశాలకు శాంతికా ముక దేశంగా ఉండాలని భావిస్తూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ముందుకు తీసుకెళు తున్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టి, మత విద్వేషాలను రగిల్చిందుకు ప్రయత్నిస్తున్న పాకిస్తాన్ చర్యలను తిప్పికొట్టాలని జనసేన పార్టీ అధ్యక్షులు వపన్ కల్యాణ్ పిలుపునిచ్చారన్నారు. ఈ అవమానీయ ఘటనను నిరసిస్తూ మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించి తొలి రోజు జెండా అవతనం చేయడం, రెండవ రోజు నిరసన వ్యక్తం చేయడం, మూడవ రోజు ర్యాలీ, మానవహారం నిర్మించి మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు యావత్ ప్రజానీకం బయటికి వచ్చి తమ సంఘీ భావాన్ని తెలియజేయాలని కోరుతున్నామన్నారు. దాడిలో పాల్గొన్న ముగ్గురు ఉగ్రవాదులను కాల్చి చంపినందుకు దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణ, నారాయణ, శ్రీరామ, భరత్ రెడ్డి, క్రిష్ణ, లక్ష్మయ్య, ఆది తదితరులు పాల్గొన్నారు.

## మతమార్పిడికి సంబంధించిన సభలు కాదు

ప్రజాభూమి,పులివెందుల




పులివెందులలో మే 5, 6 ,7,వ తేదీలలో నిర్వహిం చే రక్షణ సువార్త సభలను విజయవంతం చేయాల ని ఫ్లెక్సీలు రింగ్ రోడ్డు చుట్టూ ఏర్పాటు చేశామే కానీ అవి మత మార్పిడి సంబంధించిన ఫ్లెక్సీలు కాదని పులివెందుల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశాంత్, సభ్యులు ఉదయ్ కుమార్, దేవరాజ్, డేవిడ్ రాజ్, అశోకులు అన్నారు. శుక్రవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భం గా వారుమాట్లాడుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, మతమార్పిడికి సంబంధించినవి కావని శాంతి మార్గము ఏసుక్రీస్తు లోకమునకు శాంతిని ప్రబోధిం చే సూక్తులు మాత్రమే ఏర్పాటు చేశామన్నారు. ఫ్లెక్సీలలో ఎక్కడా కూడా మతమార్పిడి సంబంధిం చిన అంశాలు లేవన్నారు. క్రైస్తవం అనేది కులం మార్పిడిలకు సంబంధించిన కాదని శాంతి మార్గములలో ప్రబోధించు వారిని క్రైస్తవులు అంటారని వారు అన్నారు. కొంతమంది పార్టీల నాయకులు మత మార్పిడులకు సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. అవి మతమార్పిడి సంబంధించిన కాదని కేవలం రక్షణ సువార్త సభలకు సంబంధించిన ఫ్లెక్సీలు మాత్రమే ఏర్పాటు చేశామన్నారు. 5 6 7 తేదీలలో నిర్వహించే సభకు అధికారుల అనుమతి తీసుకుని లక్షలు ఏర్పాటు చేస్తామని వారన్నారు. లక్షలు ఏర్పాటుకు సంబంధించిన రుసుము కూడా మున్సిపల్ కార్యాలయంలో చెల్లిస్తామన్నారు.ఈ కార్యక్రమం లో అశోక్ పులివెందుల చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.

## విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు రెంటాల చిన్న పుల్లయ్య నేత్రదానం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణం జొన్న వెంకటయ్య వీధి కి చెందిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు రెంటాల చిన్న పుల్లయ్య (76 సంవత్సరాలు) మరణించడం తో ఆయన భార్య వరదమ్మ, కుమారుడు పుల్లయ్య, కుమార్తె హరిత, కోడలు విజయ కుమా రి, అల్లుడు శివ కుమార్ లు నేత్ర దానానికి అంగీక రిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ , స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు కు సమాచారం ఇవ్వడంతో టెక్నీషియ న్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణిం చిన 709320 4537 లేదా 9966509364 లకు సమాచారం ఇచ్చి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు నేత్ర దానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లోని చలపతి, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలి :ఉపాధి హామీ పీడీ ఆదిశేషారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజవర్గంలోని జాతీయ ఉపాధి హామీ పథకం సంబంధించి శుక్రవారం ఎంపీడీవో సభా భవనంలో క్లస్టర్ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఉపాధి హామీ పీడీ ఆది శేషారెడ్డి ఈపిడి సోమశేఖర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జాబ్ కార్డ్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి వేతనాదా రులకు పని కల్పించాలన్నారు.పనులు కల్పించడం లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పశువులకు నీటితొట్టి పనులను నీటి వసతి ఉన్న ప్రదేశంలో నిర్మించాల న్నారు.పశువులు రాకపోకలు గుంపుగా చేసేందుకు ఉన్న ప్రదేశంలో నీటి తొట్టెలు నిర్మించాలన్నారు. సేద్యపు నీటి కుంటలను,లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం వచ్చేలోపు పంట కాలాలను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. విస్తృతస్థాయిలో కూలీలకు పనులు కల్పించి, కుంటలు చెరువులు సామర్థ్యం పెంచి నీరు ఉంచే లా చూడాలన్నారు. పూడిక గుంటల కొలతలు ఎస్ ఎస్ గ్రూపులు కూలీల సంఖ్య ఆధారంగా ఇవ్వాల న్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవోలు ఏసీలు టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లపై అధికారులు, నాయకులు పూర్తి వివరణ ఇవ్వాలి

### అయోమయ పరిస్థితిలో కొత్త పెన్షన్ దారులు

### 32 వ వార్డు కౌన్సిలర్ మూలి గంగా మహేశ్వర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వం కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోమని చెప్పడం శుభపరిణామం అని 32 వ వార్డు కౌన్సిలర్ బ్రాహ్మణ పల్లె మూలి గంగా మహేశ్వరరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వదిలిన అప్లికేషన్ లో పేర్కొన్న ప్రకారం 1.12.2023 నుండి 31 .10.2024 మధ్యలో మరణించిన వారి భార్యకు మాత్రమే పింఛనుకు అప్లై చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు అన్నారు. అంటే 1.12.23 ముందు అంటే 23 నవంబర్ లో గానీ అక్టోబర్ లో గాని భర్త చనిపోతే వారి భార్యలకు ఇప్పుడు అప్లై చేసుకో వడానికి వీలు లేకుండా జీవో ఇవ్వడం జరిగింది అన్నారు. అంటే భర్తలు మరణించిన వారి భార్యలకు పింఛను ఇవ్వరా అర్హత ఉంటే పింఛను ఎవరికైనా ఇవ్వాలి కదా అన్నారు. అంతేగాని ఈ డేట్ నుంచి ఈ డేట్ మధ్యలో మాత్రమే చనిపో యిన వారికి మాత్రమే వారి భార్యలకు మాత్రమే పింఛన్ ఇస్తాము మిగతా వారికి ఇవ్వము అనడం లో అర్థం ఏమిటో అర్థం కావడంలేదని ఆయన అన్నారు. మేధావులు, అధికారులు, రాజకీయ నాయకులు, దీని గురించి కొంచెం ఆలోచించాలని ఆయన అన్నారు. అంతేగాని మేము పింఛన్ ఇస్తున్నాము అని డబ్బా కొట్టుకోవడం కాదు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛను వచ్చేలా సచివాల సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలని కోరుతు న్నాము అన్నారు. ఎవరికైనా దీనిమీద సలహాలు ఉంటే ఇవ్వండి మాకైతే అర్థం కావట్లేదు ఇదేం మత లబో అర్థం కాక పల్లెల్లో రచ్చబండ దగ్గర తలలు పీక్కుంటున్నారు అన్నారు.కూటమి ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారుల్లారా ,కూటమి నాయకుల్లా రా ఇందులో ఏ పార్టీకి సంబంధం లేదు భర్త పోయి ఒంటరి మహిళలకు పింఛన్ ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పలానా టైం లో మీ భర్త చనిపోయాడు కాబట్టి మీకు పెన్షన్ ఇవ్వము అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని కూటమినాయకులు,అధికారులు ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో అమరులకు కొవ్వొత్తుల ర్యాలీ

### -రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసార రెడ్డి

ప్రజాభూమి ,వేముల





మూడు రోజుల క్రితం దేశంలోని జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహేల్ గాన్ లో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో అమరులకు నివాళులుగా మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి, పేర్ల శేషారెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి స్థానిక ఏపీజీబీ వరకు కొవ్వొత్తుల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు దేశంలో మతకలహాలు సృష్టించేందుకు కేవలం నువ్వు హిందువువా ముస్లింవా అని అడిగి విచక్షణారహితంగా 28 మంది పర్యాటకులను చంపడం హేమమైన చర్య అని దీనికి దేశంలోని ఎన్డీఏ ప్రభుత్వం గట్టి సమాధానం ఇచ్చేందుకు అతి త్వరలో కార్యాచరణ సిద్ధం చేస్తుందని అందుకు దేశంలోని ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. ప్రపంచంలోనే భారతదేశం ఈరోజు అన్ని రంగాలలో అత్యున్న స్థాయికి ఎదగడం జరుగుతుందని దానిని సహించలేక పాకిస్తాన్ ఉగ్రవాదులు అక్కడి ప్రభుత్వ అండదండలతో విచక్షణారహితంగా అమాయకులైన పర్యాటకులపై దేశ ప్రజలపై తూటాలతో దాడి చేయి చంపడం దారుణమైన చర్యని పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుపెట్టే అంతవరకు ఎన్డీఏ ప్రభుత్వం నిద్రపోదని అలాగే ఉగ్రవాదులను బహిరంగ ఉరితీసినప్పుడే అమరులకు ఘన నివాళిని ఆ విధంగానే ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజలు టిడిపి కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

ప్రజాభూమి ముద్దనూరు



మలేరియా వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ శ్రీకాంత్ నాగార్జున ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్ జాన్సన్ ఆధ్వర్యంలో శుక్రవారంర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఎల్లం కాంపౌండ్ ఎస్ వి గిరి కాలనీ తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహిస్తూ సంబంధించిన ప్రజలకు అవగాహన కలిగించారు. ఇందులో భాగంగా వైద్యాధికారులు మాట్లాడుతూమలేరియా వ్యాధి ని పూర్తి గా కంట్రోల్ చేయాలని, డ్రై డే, ఫ్రైడే కార్యక్రమమును ప్రతి శుక్రవారం విజయవంతం చేయాలని అలాగే దోమ గ్రుడ్డును పూర్తి గా నిర్మూలన చేయాలని, పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని, మలేరియాను ప్రజలతో మమేకమై శాశ్వతం గా నిర్మూలన చేయాలని తమ సిబ్బందితో అన్నారు దోమ కాటు నుండి రక్షించుకోవడానికి దోమ తెరలు తప్పకుండ ఉపయోగించు కోవాలని, వేప ఆకు పొగ వేసుకోవాలని, డ్రైనేజీ కాలువలలో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ప్రజలను కోరారు.పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్న యెడల పంచాయతీ అధికారులకు తెలియజేయాలని కమ్యూనిటీ హెల్త్ అధికారి ప్రసాద్ యాదవ్ వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు తెలిపారు. నీరు నిల్వ ఉన్న నీటి గుంతలలో అబేట్ ద్రావణం పిచికారీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్,ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ శోభా కుమారి,రామారావు, వైద్య సిబ్బంది ఇందిరమ్మ,ఓబులేష్, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, 6వ వార్డ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## ప్రపంచ మలేరియా దినోత్సవం సంద్భంగా ర్యాలీ



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం లోని పట్టణ ఆరోగ్య కేంద్రం నందు ర్యాలీమరియు అవగాహన సదస్సు డిఎంహెచ్వో డాక్టర్ కె పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ మలేరియా వ్యాధి వ్యాప్తి నివారణగురించి వివరించడం జరిగింది డాక్టర్ శ్రవణ తేజ మాట్లాడుతూ మలేరియా నివారణ కు తీసుకోవలసిన జాగ్రతలు దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు తోడుక్కోవాలని తెలియజేశారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆర్ నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలలో మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని, చెత్త చెదారం లేకుండా చేసుకోవాలని, మురికి నీటి కాల్వలో దోమలు పెరగకుండా ఉండాలంటే కిరోసిన్ గానీ, మడ్డి ఆయిల్ గానీ వాడటం ద్వారా దోమలు వృద్ధి చెందకుండా నివారించవచ్చని తెలియజేసారు, మలేరియా జ్వరానికి సరియైన పద్ధతిలో తొందరగా చికిస్త తీసుకోవడం ద్వారా మరణాలను నివారించు.కోవచ్చునితెలియజేశారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ ఎన్ ఆవులయ్య బి యశోద. టీవీ యూనిట్స్టాఫ్ఫ్ .గోవిందరాజులు లక్ష్మిరెడ్డి,పట్టణం లోని ఏఎన్ఎంలు, ఆషావర్కర్లుపాల్గొన్నారు.

## సమరత సేవ ఫౌండేషన్ వార్షికోత్సవం
### ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం శుభం కన్వెన్షన్ హాల్లోసమరత,ఫౌండేషన్ ఆధ్వర్యం లో బాలవికాస్ వార్షికోత్సవం నిర్వహించారుసమరత ఫౌండేషన్ వారు ఎస్సీ ఎస్టీ మత్స్యకార కుటుంబాలకు పిల్లవాళ్ళకు దేవాల యంలో , స్కూ లో. హిందూ మతం ప్రాముఖ్యత గురించి వివరించి నేర్పించడం జరుగుతుందని సమరత ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాల యాలు మిగతా పిల్లవాళ్ళకు మన సాంప్రదాయం గురించిహిందూ సాంస్కృత కార్యక్రమాలు నేర్పుతున్నారు ఈరోజు మన శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరిగినది .జిల్లా కన్వీనర్,ఏనుగుల పద్మావతి. కో కన్వీనర్ తంగిరాల పద్మావతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు చదువుకునే పిల్లలకు . ఆది యోగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బొంతల కృష్ణ వారి సహకారంతో పలకలు ఎగ్జామ్ ప్యాడ్స్ బలపాలు కంపెనీ చేయడం జరిగింది అనంతరం సాంస్కృత కార్యక్రమాలు మండలాల కేంద్రాల నుంచి పిల్లలు బాల వికాస కేంద్రానికి తరలివచ్చారు

## విద్యార్థులకు క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యం
### - సంగమేశ్వర విద్యా సంస్థల కరస్పాండెంట్ సుబ్బనాయుడు



ప్రజాభూమి, వేంపల్లె

విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలంటే క్రమ శిక్షణ అనేది చాల ముఖ్యమని సంఘమేశ్వర విద్యా సంస్థల కరస్పాండెంట్ సుబ్బనాయుడు పేర్కొన్నారు. వేంపల్లెలో శు క్రవారం సాయంత్రం రాఘవేంద్ర పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘమేశ్వర విద్యా సంస్థల కరస్పాండెంట్ సుబ్బనాయుడు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు లక్ష్యం అనేది ఉండాలని అన్నారు. ప్రణాళిక బద్దంగా విద్యార్థులు చదవాలని కోరారు. చెడు ఆలవాట్లుకు దూరంగా ఉండాలని చెప్పారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను ఎప్పటికప్పుడు విద్యార్థులు నేర్చుకోవాలని కోరారు. అనంతరం ఎంఇఓలు జాఫర్ సాదిక్, స్టాలిన్ లు మాట్లాడుతూ ప్రతి రోజూ విద్యార్థి పాఠశాలకు క్రమ శిక్షణతో రావాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఫలితం దక్కుంతుందని చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్న వారిని స్పూర్తిగా తీసుకోవాలని కోరారు. అనంతరం ఒంటిగారి రామసుబ్బన్న విద్యా సంస్థల కరస్పాండెంట్ సుబ్బనాయుడుని, ఎంఇఓలు జాఫర్ సాదిక్, స్టాలిన్ లను రాఘవేంద్ర పాఠశాల కరస్పాండెంట్ బోగరాజు ఘనంగా శాలువలతో సత్కరించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. సంస్కృతిక కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులను బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సబితా పర్వీనా, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీ బస్టాండు జంతు వధశాలవేలం ప్రకటన

ప్రజాభూమి ముద్దనూరు

2025 –26 సంవత్సరానికి గాను మేజర్ పంచాయతీలో డింగ్ మరియు అన్ లోడింగ్ మోటార్ వాహనాల, అలాగే జంతువుల శాలలో రుసుము వసూలు చేసుకునే దానికి గాను అనుమతుల పొందడానికి ఈ నెల 29న సాయంత్రం మూడు గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ సెక్రెటరీ లక్ష్మం నర్సింహులు పేర్కొన్నారు. వేలంలో పాల్గొనడానికి జంతువుల దశలకు 40 వేలు రూపాయలు, అలాగే లోడింగ్ అన్లోడింగ్ వాహనాల నుండి రుసుము వసూలు చేడుకోవడానికి నాలుగు లక్షల రూపాయలు పంచాయతీ పేరు మీద బ్యాంకులో డి,డి కట్టి బ్యాంకి ధ్రువీకరించిన పత్రాన్ని పంచాయతీ అధికారులకు ఇవ్వాలన్నారు. ఈ వేలంలో ఎక్కువ పంచాయతీ ఆదాయ నిమిత్తం ఎక్కువ పాడుకున్న వారికి ఈ అర్హత ధ్రువీకరణ పత్రం ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. అలాగే వేలంపాటను రద్దు చేయడం, అనుమతించడం అన్ని పంచాయతీ అధికారుల ఆదేశానుసారం ఉంటాయన్నారు

## ఉగ్రవాదులు దాడివి ఖండిస్తూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతోశాంతియుత ర్యాలీ.



ప్రజాభూమి గోకవరం :

జమ్మూ కాశ్మీర్లో లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ గోకవరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతియత ర్యాలీ నిర్వహించారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్లో 26 మంది భారతీయులు మృతికి కారణమైన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు చేసిన చర్యను ఖండిస్తూ గోకవరం శ్రీ వాసవి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీఆర్యవైశ్య కళ్యాణ మండపం నుండి ప్రధాని రహదారి మీదుగా గోకవరం పంచాయతీకార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోకవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బత్తుల నానాజీ, చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా, పసుమర్తి మరిడి రాజు సంఘం నాయకులు పాల్గొన్నారు

## కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ జనసేన ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ
### జనసేన పార్టీ నియోజకవర్గ ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణం నందు భారీ నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది.లిలి అనంతరం దాడికి గురైన మృతుల పట్ల మౌనం పాటించి, అదే దాడిలో మరణించిన జనసేన కార్యకర్త సోమిశెట్టి మధుసుధన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు తెలియజే యడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లా డుతూ ఉగ్రవాదులు ఎక్కడ ఉన్న వారిని కఠినంగా



శిక్షించాలని, శాంతియుత భావంతో అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్న మన భారతదేశంలో ఇలాంటి ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, కులాలకు, మతాలకతీతంగా ప్రతీ ఒక్కరూ మృతి చెందిన మన భారతీయుల కుటుంబాలకు భరోసాని వ్వాలని, ఎన్డీఏ ప్రభుత్వం నేతృత్వంలో భారత ప్రభుత్వం ప్రతీకారం తీర్చుకుం టుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాస రావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పఠాన్ షఫీ, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, కంబం వెంకట రమణ, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీను ఆవుల వెంకట్, బట్టగిరి మురళీధర్ రెడ్డి, వెలుగు కాశీరావు, గుండెబొమ్ము శ్రీను, సునీల్, మహేష్, రసూల్, జనసేన వీర మహిళలు జనసేన వీర మహిళలు పిన్నెబోయినలక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, వాసవి ప్రియా, బాలబాయి, నాయకులు పిచ్చయ్య,శివ సింగ్, మణికంఠ ఈర్ణపాటి సుబ్బారావు, రఘు, అనిల్ శిరిగిరి అరుణ్ సాయి ఆదిత్య మరియు జనసేన కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయానికి నాంది పీఎండిఎస్ పద్ధతి :డిపిఎం షణ్ముగం





ప్రజా భూమి, రామచంద్రపురం

ప్రకృతి వ్యవసాయానికి మొట్టమొదట పాటించాల్సిన పద్ధతి పిఎండిఎస్ ( ప్రీ మాన్ సూన్ డ్రై సోయింగ్) విధానాన్ని పాటించడంతో ప్రకృతి వ్యవసాయానికి నాంది పలుకుతామని తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ వి.షణ్ముగం అన్నారు శుక్రవారం రామచంద్రాపురం మండలం కుప్పం బాదురు పంచాయతీ వడ్డీ కాలువ గ్రామంలో ఎల్ టు లాలెమ్మ మామిడి తోటలో డిపిఎం షణ్ముగం ఆధ్వర్యంలో మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ కలిసి 30 రకాల విత్తనాలతో దాదాపు 300 కిట్లు (ఒకటి 10 కేజీలు) తయారు చేశారు. ఈ సందర్భంగా డిపిఎం మాట్లాడుతూ రైతులందరికీ ప్రకృతి వ్యవసాయ విధానాలను, ముఖ్యంగా రామచంద్రపురం మండలం ప్రకృతి వ్యవసాయ మోడల్ మండలంగా ఉన్నందున ప్రతి రైతుకు పిఎండిఎస్ పద్ధతి వలన కలుగు ప్రయోజనాలు రైతులకు తెలియపరిచే విధంగా ప్రతి ఒక్క ప్రకృతి వ్యవసాయ కార్యకర్త పనిచేయాలని. ముఖ్యంగా వేసవికాలంలో భూమిని కప్పి ఉంచడానికి భూసారవంతాన్ని కాపాడడానికి ముఖ్యమైన మార్గం పీఎండిఎస్ విధానమని తెలియపరిచారు. ఈ సందర్భంగా జిల్లా యాంకర్ రవిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయ సాగుపై ప్రత్యేక దృష్టి సారించారని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులకు పూర్తిగా తెలియపరిచే విధానంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా పీఎండిఎస్ విధానంపై రైతులకు తెలియపరచాలని సూచించారు. అనంతరం పిఎండిఎస్ కిట్స్ ను సిబ్బందికి , రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, మండల టీం లీడర్ విమల, ఎంటిలు రంగయ్య, గీతా రాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి
### జూన్ 1 న రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ధర్నా
### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

రైతుల సమస్యలు పరిస్కరించడంలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం తగదని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆరోపించా రు.శుక్రవారం ఆయన స్వగృహం లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ నియోజకవర్గం లో రెవెన్యూ అధికారులు రీసర్వేలో సమస్యలు ఉత్పన్నం అవుతున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని రైతుల చిన్న సమస్యలను కూడా పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యంగా చక్రాయపే ట, తొండూరు తహశీల్దారులు ప్రజావేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తూతూమంత్రంగా విచార ణ చేస్తున్నారన్నారు. తహశీల్దారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు కూడా వస్తుందన్నారు. తొండూరు మండలంలో 8 గ్రామాలలో ఆన్లైన్లో రైతుల పేర్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని అనేక మార్లు కలెక్టర్, జాయింట్ కలెక్టర్,ఆర్డీ ఓ తాసిల్దార్ల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదన్నారు. తెలుగు దేశం పార్టీ సమావేశాలలో ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దృష్టికి కూడా తీసుకుపోయామని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టంగా చెప్పడం జరిగింద న్నారు. ఒక్కరోజు జీతాలు ఆలస్యమైతే గగ్గోలు పెట్టే అధికారులకు సమస్యల పరిష్కారంలో తాత్సారం ఎందుకు..? చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. మే నెలాఖరు లోపు నియోజకవర్గంలో ని రైతుల సమస్యలు పరిష్కారం చూపకపోతే. జూన్ 1న రైతులతో కలిసి ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని ఆయన అధికారులు హెచ్చరించారు. ఇప్పటికైనాజిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి ,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడా వికాస కేంద్రం(ఇండోర్ స్టేడియం) ను పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట

క్రీడలు ద్వారా మానసిక ఉల్లాసం, శరీర ద్రాడత్వం తో పాటు భవిష్యత్తులో స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు కూడా సాధించవచ్చని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ రెండు కోట్ల రూపాయలతో గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టి 80% పనులు పూర్తి చేస్తే గత వైసిపి ప్రభుత్వం చేతకానితనంతో నిర్లక్ష్యంగా వదిలేసిందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం గోకవరం రోడ్ లోని క్రీడా వికాస కేంద్రంను ఆయన పరిశించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులను స్పోర్ట్స్ డిపార్ట్మెంట్, జిల్లా క్రీడా వికాస కేంద్రం వారిని కూడా ఈ స్టేడియం యొక్క స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ కు సాప్ డిపార్ట్మెంట్ వారు వివరాలు తెలియజేస్తూ 40 లక్షల రూపాయలతో పై రూఫ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫ్లోరింగు, పెయింటింగు, టైల్స్, కిటికీలు, డోర్లు, బోరు, సెప్టిక్ ట్యాంకో నిర్మాణం చేశామని ఇంకో 60 లక్షలు ఉంటే కాంపౌండ్ వాల్, గేట్, వుడ్ వర్క్ పూర్తి చేసి ప్రారంభోత్సవం తీసుకువచ్చని అన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ జగ్గంపేట ప్రాంత క్రీడాకారులందరికి ఇండోర్ స్టేడియం ఉపయోగపడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని 80 శాతం పనులు పూర్తయ్యాక ప్రభుత్వం మారడం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండడంతో మళ్లీ కూటమి ప్రభుత్వం రావడం



మిగిలి ఉన్న పనులన్నీ పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తేవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల వెంకటేశ్వరరావు, కోర్పు సాయి తేజ, మండపాక అప్పన్న దొర, తిరుమలాయపాలెం సర్పంచ్ పురంశెట్టి శివాజీ, యల్లమిల్లి మాజీ సర్పంచ్ బూర ప్రసాద్, మారిశెట్టి రాధా, నలమాటిఆనంద్, రాయి సాయి, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్లో ఆర్మీ ముసుగులో ఉగ్రవాదుల దాడులు పిరికిపందల చర్య.
### బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు.జనమాల నాగయ్య

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం బిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా లౌకిక రాజ్యంగా ఉన్న భారత్ ను విచ్చిన్నం చేసేందుకే ఉగ్రవాదులు కశ్మీర్ లో పర్యాటకుల పై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారని ఇది హేయమైన, పిరికిపందల చర్య గా బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు శుక్రవారం న ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు.ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండకు 28 మంది బలయ్యారని,ఇది చూసిన తరువాత ప్రతి ఒక్కరి గుండె బరువెక్కిందని ఆయన అన్నారు.ఈ దాడికి ప్రతిగా ఇండియన్ ఆర్మీ అంతకంతకూ బదులుతీర్చుకుంటుందన్నారు.కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు అనంతరం అంతా ప్రశాంతంగా ఉందని,కాశ్మీర్ను అభివృద్ధి చేసేందుకు భారత ప్రభుత్వం అకుంఠిత దీక్షతో కృషి చేస్తోందన్నారు.ఇటువంటి తరుణంలో ఉగ్రవాదులు చొరబడి దాడులకు పాల్పడటం సభ్య సమాజం తలదించుకునే చర్యని అన్నారు.దొడ్డిదారిన వచ్చిన ఉగ్రవాదులు భద్రతా దళాల ముసుగులో కాల్పులు జరిపి



దొంగదెబ్బతీశారని,వారు ఎదురుగా నిలబడి ఇండియన్ ఆర్మీని ఎదుర్కొనే దమ్ము లేకనే ఇటువంటి దుశ్చర్యలకు ఒడికట్టారని తెలిపారు.ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో పాక్ ఉగ్రవాదులు కుట్రలు చేసి దేశ సౌర్వభౌమత్వానికి సవాలు విసురుతున్నారని, దెబ్బతీయలేరన్నారు.గతంలో కూడా ఇండియా ఆర్మీ వాహనాల మీద దాడులు చేస్తే వారి స్థావరాలను నేలమట్టం చేసి వందల మంది ఉగ్రవాదులను మట్టుబెట్టిన విషయాన్నీ ఆయన గుర్తు చేశారు.ఈసారి కూడా అటువంటి దాడులు చేసి ఉగ్రవాదులను,ఉగ్ర సంస్థలను అంతమొందించాలని భారత ప్రభుత్వాన్ని బహుజన సైన్యం అధ్యక్షుడు జనుమాల నాగయ్య డిమాండ్ చేశారు. ఉగ్రదాడిలో చనిపోయిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677